


# విశ్వంవాయిస్

అవినీతిపై - అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 162 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-

## పవన్ కోసం
## కనిగిరి వెయిటింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరి ఎదురు చూస్తోంది. పవన్ వస్తేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని అక్కడి వారు డిప్యూటీ సీఎం కోసం నిరీక్షిస్తున్నారు. తమ ఆవేదన, ఆందోళన తగ్గాలంటే డిప్యూటీ సీఎం పవన్ ఒక్కరి వల్లే అవుతుందని, ఆయన ఆసరాగా నిలిస్తేనే తమ జీవితాలు, ప్రాణాలు నిలుస్తాయని కనిగిరి వాసులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కనిగిరిలో కిడ్నీ వ్యాధి తీవ్ర సమస్యగా మారుతోంది. ఫ్లోరైడ్ నీటి ప్రభావంతో కనిగిరి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో

మిగతా 2

## అభయారణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీపై వివరాలు సమర్పించండి



3

# రైతన్నపై ఫోకస్



- మిర్చి రేట్లపై ఢిల్లీని కదిలించిన బాబు..
- నేడు హస్తినలో కీలక భేటీ
- ధరల స్థిరీకరణ, ఎగుమతి సమస్యలపై కీలక నిర్ణయం వెలువడే అవకాశం
- ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారానికి వచ్చి అన్నదాతల సమస్యపై సీఎం ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ మంత్రి చౌహాన్‌తో వర్చువల్ భేటీ
- సహకారానికి సిద్ధమైన మోదీ సర్కారు
- జలజీవన్, పోలవరంపై పాటిల్‌తో చర్చలు
- గత సీఎంలకు భిన్నంగా బాబు పర్యటనలు
- ఏపీ కోసం తరచూ కేంద్ర మంత్రుల వద్దకు
- 'గుట్టు'గా సొంత పనులపై నాడు జగన్
- ధరల పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా
- మిర్చి రైతులను ఆదుకుంటాం: చంద్రబాబు

### విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్లే మిర్చి ధర పతనమని వెల్లడి

**న్యూఢిల్లీ/అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని మిర్చి రైతుల సమస్యపై గురువారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. రైతుల అంశాలకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇస్తుండటంతో కేంద్రప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో అప్రమత్తం అయింది. సాగు వ్యయాలు పెరిగిపోవడం

మిగతా 2

## ఢిల్లీలో కొలువు దీరిన
# కొత్త సర్కార్
### నాలుగో మహిళా సీఎంగా చరిత్ర



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మధ్యాహ్నం సరిగ్గా 12:35 నిమిషాలకు రామ్‌లీలా మైదాన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఆరుమంది– పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, ఆతిష్ సూద్, మన్జీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్.. మంత్రులుగా ప్రమాణం చేశారు. రేఖా

మిగతా 2

## జగన్ మాస్ ఎలివేషన్స్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** దాదాపు తొమ్మిది నెలల తరువాత జగన్ బయటకు వచ్చారు. ఆయన వరసగా జిల్లాల టూర్లు చేస్తున్నారు. అధికార టీడీపీ కూటమి మీద హాట్ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు తొమ్మిది నెలల తరువాత జగన్ బయటకు వచ్చారు. ఆయన వరసగా జిల్లాల టూర్లు చేస్తున్నారు. అధికార టీడీపీ కూటమి మీద హాట్ కామెంట్స్ చేస్తున్నారు. దాంతో ఏపీలో జగన్ కామెంట్స్ పెద్ద ఎత్తున చర్చనీయాంశం

మిగతా 2

## వలసదారులకు ట్రంప్ దిమ్మదిరిగే షాక్..!
### కీలక ఉత్తర్వులపై సంతకం..!



**వాషింగ్టన్ :** అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ అక్రమ వలసదారులపై ఉరుముతున్న డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు మరో అతి పెద్ద నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా అమెరికాలో అక్రమంగా వలస వచ్చి నివాసం ఉంటున్న వారిని ఇప్పటివరకూ వారి స్వదేశాలకు సొంత విమానాలు ఎక్కించి మరీ తరిమేస్తున్న ట్రంప్ దీనిపై విమ ర్శలు రావడంతో రూటు మార్చినట్లు తెలుస్తోంది. వలసదారులపై

మిగతా 2

## జగన్... ఐదేళ్ల పాలనలో రైతు సంక్షేమాన్ని శూన్యం చేసావు



3

## కష్టపడి గెలిస్తేనే...వర్మ ట్వీట్ వైరల్!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పిఠాపురం వర్మ సడెన్ గా ఒక ట్వీట్ వేసారు. అది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కష్టపడి గెలిస్తేనే అంటూ వర్మ వేసిన ఈ ట్వీట్ ఎవరి మీద ఎద్దుకోసం అన్నదే ఇపుడు చర్చ నడుస్తోంది. పిఠాపురం ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ మీద ఈ ట్వీట్ వేసారా అన్న సందేహాలూ తలెత్తుతున్నాయి. ఎందుకంటే తన ఎక్స్ హ్యాండిల్ లో వర్మ పెట్టిన పోస్టుతో పాటుగా వీడియోను కూడా జత చేశారు. దానిలో

మిగతా 2

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లైన్ క్లియర్ !



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రానికే తలమానికంలా ఉంటూ వస్తోన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ అమలులోకి వచ్చింది. వీఆర్ఎస్‌కు యాజమాన్యం తెర తీసింది. తొలి దశలో 1,140 మంది ఉద్యోగులకు వీఆర్ఎస్ అనుమతి లభించింది. ఈ మేరకు వారికి నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలుస్తోంది. కిందటి నెలలో వీఆర్ఎస్ ప్రతిపాదనలను స్వీకరించింది వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం. మొత్తం 1,613 మంది వీఆర్ఎస్ కోసం దరఖాస్తు దాఖలు చేసుకున్నారు. వాటిని పరిశీలించడానికి ప్రత్యేకంగా ఓ కమిటీ ఏర్పాటు చేసింది అప్పట్లో. తాజాగా ఈ కమిటీ 1,140 మందిని వీఆర్ఎస్‌కు అర్హులుగా గుర్తించింది. మరో 386 మందికి ఆ అర్హత లేదని తేల్చి చెప్పింది. వారి దరఖాస్తులను తిరస్కరించింది. మరో 87 మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు అర్హులే అయినప్పటికీ వాళ్లంతా కూడా ఉన్నతాధికారులు కావడం వల్ల ఇప్పట్లో అనుమతి ఇవ్వకూడదని ఈ కమిటీ

మిగతా 2

## కర్నూలులో
# హైకోర్టు బెంచ్



**కర్నూలు, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయలసీమ వాసుల చిరకాల వాంఛ కర్నూలులో హైకోర్టు బెంచ్ పై ఉన్నత న్యాయస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాయలసీమ ప్రాంత వెనుకబాటును పరిగణించి, ఆ ప్రాంత పురోగతికి కర్నూలు నగరంలో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం హైకోర్టును కోరింది. అయితే ప్రభుత్వం రాసిన లేఖపై తాము కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. బెంచ్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందకు న్యాయమూర్తులతో కమిటీ వేశామని పేర్కొంది. ఆ కమిటీ నివేదిక వచ్చేవరకు వేచిచూడాలని హైకోర్టు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీల్లో

మిగతా 2

## వంశీపై థర్డ్ డిగ్రీ : టెన్షన్లో వైసీపీ!



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో వైసీపీకి టెన్షన్ పెరిగిపోతోంది. వంశీపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడంతో వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. కూటమి సర్కారుకు ప్రధాన టార్గెట్ అయిన వంశీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని ఆయన తరఫు న్యాయవాదులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించడంతో

మిగతా 2

## మహిళల పథకంకు ముహూర్తం ఖరార్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మధ్యాహ్నం 12:35 నిమిషాలకు రామ్‌లీలా మైదాన్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ముఖ్యమంత్రి, మంత్రులూ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా వారితో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఎన్నికైన విషయం తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షం ఆమెను తమ అధినాయకురాలిగా ఎన్నుకుంది. కేంద్ర పరిశీలకులు రవిశంకర్ ప్రసాద్, ఓం ప్రకాష్

మిగతా 2

## ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్‌కు
# అధికారుల షాక్ !
### ముగ్గురిపై వేటు-ఎండీ,ఈడీపై సీఐడీ..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్‌లో రాజకీయాలు మరింత ముదిరాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వం నియమించిన 400 మంది ఉద్యోగుల్ని తొలగించాలని నిర్ణయించిన చైర్మన్ జీవీ రెడ్డి.. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చారు. అయితే వారిని

మిగతా 2



## కేటీఆర్ పేరుతో ఉన్న
# టీ స్టాల్ క్లోజ్
### రియాక్ట్ అయిన కేటీఆర్..!

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలో ఓ కలెక్టర్....తానొక ప్రభుత్వ సర్వెంట్ అనే విషయం మరిచి రాజకీయ నాయకుడిలా ప్రవర్తించడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. సిరిసిల్లలో ఓ చిన్న

మిగతా 2

## మీకు ఆ దమ్ముందా - షర్మిల సవాల్..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం పై మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా జగన్ కు గుంటూరు లో భద్రత కల్పించకపోవటం పైన వైసీపీ నేతలు గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసారు. ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. జగన్ ఈ సారి అసెంబ్లీకి వెళ్లే అవకాశాలు కనిపించటం లేదు. ఇదే అంశం పైన పీసీసీ చీఫ్ షర్మిల మరోసారి స్పందించారు. తన పైన వ్యాఖ్యలు చేసిన బొత్సాకు ఘాటు రిప్లై ఇచ్చారు. వైసీపీని సవాల్ చేసారు. బీజేపీకి దత్త పుత్రుడుగా పీసీసీ చీఫ్ షర్మిలను ఉద్దేశించి మండలిలో ప్రతిపక్ష నేత బొత్సా కీలక వ్యాఖ్యలు చేసారు. వీటికి కౌంటర్ గా షర్మిల వైసీపీని టార్గెట్ చేసారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘంగా చేసిన పోస్టులో పలు అంశాలను ప్రస్తావించారు. షర్మిల తన పోస్టులో.. "బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా

మిగతా 2



# ఎడిటర్ వాయిస్

## పెద్దల సభకు పెద్దరికంగా

సాధారణ ఎన్నికల వలె గాక ఈ ఎన్నికలకు ఓ ప్రత్యేకమైన నేపథ్యం ఉంది. శాసనమండలిని పెద్దల సభ అని కూడా పిలుస్తారు. రాజ్యాంగం లోని నిబంధన ప్రకారం ఆ యా రాష్ట్రాల శాసనసభల ఆమోదం పొందితే ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్రపతి అనుమతితో శాసనమండలిని ఏర్పాటు చేయవచ్చు. ఆ రకంగా మన రాష్ట్రంలో శాసనమండలి ఏర్పాటయింది. దీనిని 1985లో నాటి ఎన్.టి.రామారావు ప్రభుత్వం రద్దు చేసింది. మరలా వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రభుత్వం 2007లో శాసన మండలిని పునరుద్ధరించింది. అప్పటి నుండి నేటి వరకు రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా శాసన మండలి కొనసాగుతోంది. పెద్దల సభ ఏర్పాటుపై రాజ్యాంగ పరిషత్‌లో పెద్ద చర్చే జరిగింది. ఇది అవసరమా, అనవసరమా అనే రెండు కోణాల నుంచి పరిశీలన జరిపిన పిదప డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచన మేరకు దీని ఏర్పాటుకు రాజ్యాంగంలో అవకాశం కల్పించబడింది. శాసనమండలిలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గం సభ్యులతో పాటు, ఎమ్మెల్యేల చేత ఎన్నుకోబడిన సభ్యులు, స్థానిక సంస్థల ప్రతినిధులచే ఎన్నుకోబడిన సభ్యులు, గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులు వంటి వారు కూడా ఉంటారు. అయితే శాసన మండలిలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానాలు కేటాయించడంలో అర్థం, పరమార్థం ఉన్నాయి. మన రాష్ట్రంలో మొత్తం శాసనమండలి 58 స్థానాలలో ఐదు స్థానాలు పట్టభద్రుల నియోజక వర్గాలకు, మరో ఐదు స్థానాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కేటాయించబడ్డాయి. పెద్దల సభకు ఎన్నికయ్యే ఈ పది మంది సభ్యులపైన ఒక గురుతర బాధ్యతను రాజ్యాంగం ఏర్పాటు చేసింది. అదేమిటంటే ఎంత మంచి ప్రభుత్వమైనా నిర్ణయాలను చేస్తున్నప్పుడు తన రాజకీయ ప్రయోజనాలను కూడా చూసుకుంటూ ఉంటుంది. అందువల్ల సహజంగానే తప్పు నిర్ణయాలు చేయడానికి కూడా అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భాలలో పెద్దల సభ జోక్యం చేసుకొని అటువంటి నిర్ణయాలను మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అయితే రాజకీయ పార్టీల ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు సహజంగానే ఈ పని చేయలేరు. అందువల్ల ఈ పెద్దల సభకు ఎన్నికయ్యేవారు రాజకీయాలకు అతీతంగా, ప్రజల పక్షాన నికరంగా నిలబడి, ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను ప్రశ్నించి, సరిచేయగలిగే స్థాయి కలిగి ఉండాలి. అటువంటి తెగువ, దార్శనికత ప్రదర్శించేవారు ఈ సభకు ఎన్నికైతే అది పెద్దల సభకు గౌరవం దక్కించినట్లు లెక్క. అయితే ఇటువంటి సభను కూడా పునరావాస కేంద్రంగా మార్చేసిన పాలకులు, పెద్దల సభను రాజకీయ సభగా మార్చేస్తున్నారు. కాంట్రాక్టర్లను, బడా వ్యాపారస్తులను, పోటీలకు పెట్టి, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఎలాగైనా గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు తప్ప ఈ పెద్దల సభకు తగ్గ హుందాతనం ప్రదర్శించడం లేదు. ఉదాహరణకు నేడు కృష్ణ, గుంటూరు జిల్లాలకు జరుగుతున్న ఎన్నికలలో అధికార కూటమి అభ్యర్థి కోటీశ్వరుడైన బడా పారిశ్రామికవేత్తపై ప్రముఖ విద్యావేత్త, మేధావి కె.ఎస్.లక్ష్మణరావు తలపడుతున్నారు. గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానానికి తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి వ్యాపారవేత్త, కోటీశ్వరుడితో ప్రజా ఉద్యమ నాయకులు డి.వి.రాఘవులు పోటీ పడుతున్నారు. అలాగే ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం మద్దతుతో ప్రస్తుత ఎమ్మెల్సీ, బిజెపి మద్దతుతో ఒక మాజీ ఎమ్మెల్సీ పోటీ చేస్తుండగా, వారిద్దరితో ఉపాధ్యాయ ఉద్యమ నేత కోరెడ్ల విజయగౌరి తలపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అభ్యర్థులలో ఎవరిని గెలిపించుకుంటే పెద్దల సభకు గౌరవం దక్కుతుంది? ఏ ప్రజా సమస్యలు ఈ పెద్దల సభలో చర్చకు వస్తాయి? ఎవరు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలపై గళమెత్తుతారన్నది పట్టభద్రులు, ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించి, ఓటు వేయవలసిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఉంది. దానికి భిన్నంగా ఇక్కడ కూడా కులం, డబ్బు, గిఫ్టులు వంటి ప్రలోభాలకు గురి చేయాలని శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటికి లోనైతే విద్యావంతుల కోవలోనికి వస్తామా అన్నది ఒకసారి ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## కనిగిరి వెయిటింగ్

వందల మంది కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారు. కాళ్లు, చేతులు వంకరపోయి దివ్యాంగులుగా మారుతున్నారు. సరైన చికిత్స, వైద్యం ద్వారా వ్యాధి నయం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక అల్లాడిపోతున్నారు. ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానికులు చెబుతున్నారు. కనిగిరిలో డయాలసిస్ కేంద్రం ఉన్నా, సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదు. ఫ్లోరైడ్ నీటి సమస్యను అధిగమిస్తేనే కనిగిరిలో భవిష్యత్ తరాలకు భద్రత ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ చానల్ ప్రతినిధులు కనిగిరి సమస్యపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మరోమారు ఈ అంశంపై చర్చకు తావిచ్చారు. చాలా ఏళ్లుగా కనిగిరి వాసులను పీడిస్తున్న కిడ్నీ భూతం నయం కావాలంటే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ తీసుకోవాల్సిందేనని అభిప్రాయం ఎక్కువ మందిలో కనిపిస్తోంది. కనిగిరిలో టీడీపీ తరపున గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఉన్నారు. రోగుల సమస్యలపై ఆయన స్థాయిలో చేస్తున్న ప్రయత్నాలు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నాయి. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం జరిగితేనే కనిగిరి పట్టిన రోగం వదులుతుందని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. తమ బాధలను ప్రత్యక్షంగా చూసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒకసారి కనిగిరి రావాలని ఎక్కువ మంది కోరుకుంటున్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఇదే మాదిరిగా కిడ్నీ వ్యాధులు ఆ ప్రాంతాన్ని కకావికలం చేశాయి.

## రైతన్నపై ఫోకస్

ఎగుమతులకు దారులు మూసుకుపోవడంతో తలెత్తిన మిర్చి రేట్ల సమస్యను చౌహాన్ దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. చంద్రబాబుతో చర్చల తర్వాత చౌహాన్ తన అధికారులతో సమీక్షించారు. ఈ సమస్యపై శుక్రవారం ఉన్నతాధికారుల స్థాయి సమావేశం నిర్వహించాలని అప్పటికప్పుడే నిర్ణయం తీసుకున్నారు. మిర్చి రైతుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి.. ఒక స్పష్టతకు వచ్చి.. చర్యలను ప్రారంభిస్తామని చంద్రబాబుకు చౌహాన్ హామీ ఇచ్చారు. రాష్ట్ర సమస్యలను ఢిల్లీలో వినిపించడానికి, వాటికి పరిష్కారం సాధించడానికి చంద్రబాబు చురుగ్గా వేస్తున్న అడుగులు ఢిల్లీ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. గతంలో అప్పటి సీఎం జగన్ ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా రాష్ట్రం కోసం కాకుండా.. ఏవో సొంత పనుల మీద వచ్చి.. కలవాల్సిన వారిని గుట్టుగా కలిసేసి వెనుదిరిగేవారని ఢిల్లీ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయి. చంద్రబాబు శైలి ఇందుకు పూర్తి భిన్నం. ఢిల్లీకి ఎప్పుడు వచ్చినా, రాష్ట్రానికి ఏం తీసుకెళ్లాలన్న తపనే ఆయనలో కనిపిస్తోందని ఈ వర్గాలు చెబుతున్నాయి. గురువారం వరుసగా ఇద్దరు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలిశారు. కేంద్ర మంత్రి చౌహాన్‌ను వర్చువల్‌గా కలిసి రైతుల సమస్యలను చర్చించారు. ఉత్తరాంధ్ర మైనర్ ఇరిగేషన్, పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో మాట్లాడారు. 'అభివృద్ధిలో గుజరాత్ మాకు ఆదర్శం. మీ రాష్ట్రంతో మమ్మల్ని పోటీ పడనివ్వండి' అంటూ పాటిల్ వద్ద సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్ ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి లాంటిదని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం రైతులు ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. మాజీ ప్రధానమంత్రి వాజపేయితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ?మిర్చి ధరలు పడిపోవడంపై కేంద్రంతో చర్చించినట్లు చంద్రబాబు వివరించారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రేట్లు పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో మిర్చి రైతులకు మంచి ధర లభించిందని తెలిపారు. ధరల పతనంపై సమీక్షిస్తానని కేంద్ర మంత్రి చౌహాన్ హామీ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉండగా, ఇప్పటికే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని వివరించారు. "మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే కావాలి. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటాను" అని సీఎం తెలిపారు.

జల్‌జీవన్ పనులకు రూ.27వేల కోట్లు

జల్‌జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టుపై జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించినట్టు చంద్రబాబు తెలిపారు. "నదుల అనుసంధానంపై చర్చించాం. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు త్వరలో ఏపీకి వస్తారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికీ సురక్షిత నీటిని అందించే జల్‌జీవన్‌మిషన్‌ను వైసీపీ ప్రభుత్వం ఒక శాతం కూడా ఉపయోగించుకోలేకపోయింది. ఏపీకిరూ.27 వేల కోట్లను మంజూరు చేసినా పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామనే పరిస్థితికి వచ్చింది. జల్‌జీవన్ నిబంధనలు కేంద్రం మార్చి 2028కి పనులు పూర్తిచేయాలని గడువు పెంచింది. దానిప్రకారం గతంలో కేటాయించిన రూ.27వేల కోట్లు మాత్రమే వస్తాయి. అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. ఈ అంశంపై కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం. ఒక ప్రభుత్వం అనుసరించే తప్పుడు విధానాలతో ప్రజలు ఏ విధంగా నష్టపోతారో తెలిపేందుకు జల్‌జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్లూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది." అని చంద్రబాబు వివరించారు.

నీటి పంపిణీ సున్నితమైన అంశం..

కృష్ణా నీటి తరలింపు అంశం సున్నితమైన సమస్య అని, దాటిపై రాజకీయం చేయడం తగదని సీఎం చంద్రబాబు సూచించారు. "నదులు ప్రవహించే వరుసలో చూస్తే ఏపీ చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్లందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాటినే వాడుకుంటున్నాం. కృష్ణా జలాల సమస్య ఉంది. ఇప్పటివరకు పాత విధానం ప్రకారమే ముందుకు వెళుతున్నాం. పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో రాజీ పడబోం. నీటి నిల్వసామర్థ్యం 45.72 మీటర్లు ఉంటుంది" అని సీఎం తెలిపారు. వంశీ అరెస్టుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నారు. ఇందులో రాజకీయాలకు చోటు లేదన్నారు.

## కొత్త సర్కార్

గుప్తా తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి విజయఢంకా మోగించారు. తన ప్రత్యర్థి, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన బందన కుమారిని 29 వేలకు పైగా ఓట్ల తేడాతో మట్టికరిపించారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైనప్పటికీ- ముఖ్యమంత్రి పీఠం ఆమెకే దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతీయ జనతా పార్టీ రాజకీయ వ్యూహానికి అద్దం పట్టింది. ఢిల్లీని పరిపాలించే నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా చరిత్ర సృష్టించారు. గతంలో బీజేపీ నుంచి సుష్మ స్వరాజ్, కాంగ్రెస్ తరపున షీలా దీక్షిత్ హస్తినాపురిని ఏలారు. ఆ తరువాత ఇటీవలే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఆతిషి కొంతకాలం పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ ముగ్గురి తరువాత తాజాగా మహిళకే పట్టం లభించింది.

## జగన్ మాస్ ఎలివేషన్స్ !

అవుతున్నాయి. వైసీపీ పని అయిపోయింది అన్న వారికి జగన్ కోసం వస్తున్న జనాలు చూస్తే ఆయనకు ఉన్న క్రేజ్ ఏంటో అర్థం అవుతోంది. అదే టైం లో వైసీపీలో కూడా ఒక రకమైన నిరాశ నిర్వేదం కనిపిస్తున్నాయి. వరసబెట్టి నాయకులు అంతా పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారు. వైసీపీ బతికి బట్ట కడుతుందా అన్న చర్చ సాగుతున్న నేపథ్యంలో వైసీపీ అధినేతగా చాలా కాలానికి జనంలోకి వచ్చారు. అయితే జగన్ లో చాలా మార్పు కనిపిస్తోంది అన్నది ఆయన మీడియా ముందు చేస్తున్న కామెంట్స్ ఆయన కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేస్తున్న పదునైన విమర్శలు అన్ని చూస్తే అర్థమవుతోంది. సాధారణంగా జగన్ మాట్లాడేది తక్కువగానే ఉంటుంది. ఆయన మీడియా ముందుకు వచ్చినా పేపర్లను దగ్గర పెట్టుకుని ప్రభుత్వం ఏమి చేయలేదు, ఏ హామీలు ఇచ్చింది ఇలా వరసబెట్టి ఒక్కోటీ చెబుతూ వెళ్తారు. ఆ మీదట ఆయన విమర్శలు చేసినా అవి చిన్నగానే ఉంటాయి. పైన దేవుడు ఉంటాడు అన్నీ చూసుకుంటాడు, తప్పులు చేసిన వారికి మొట్టికాయలు వేస్తాడు అని జగన్ మాట్లాడడం జరుగుతూ ఉంటుంది. దానిన్నే అంతా చూస్తూ వచ్చారు. కానీ జగన్ ఎందుకో 2.0 అవతార్ ఎత్తారా అన్న చర్చ అయితే పార్టీ లోపలా బయటా సాగుతోంది. ఈ మధ్యనే పార్టీ క్యాడర్ తో ఆయన మాట్లాడుతూ ఇక మామూలుగా ఉండదు, జగన్ వేరే లెవెల్ అన్నట్లుగా హింట్ ఇచ్చారు. దానికి తగ్గట్లుగానే ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించిన అనంతరం మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ చేసిన హాట్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. నిజానికి జగన్ అయిదేళ్ళ పాటు సీఎం గా పనిచేసి ఉన్నారు. అంతకు ముందు అయిదేళ్ళ పాటు ప్రధానా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు.

## వలసదారులకు ట్రంప్ దిమ్మదిరిగే షాక్..!

పెట్టే ఖర్చు తగ్గించుకుంటూ వారిని తమంతట తామే స్వదేశాలకు పారిపోయేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో నివాసం ఉంటున్న అక్రమ వలసదారుల్ని ఇప్పటికే గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ట్రంప్ సర్కార్ కు సమాచారం ఇచ్చారు. దీని ఆధారంగా ఇప్పుడు అక్రమ వలసదారులకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల ప్రయోజనాల్ని నిలిపేస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఇందులో ఆర్థిక ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం, ఇతర రంగాల్లో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ట్రంప్ తాజా సంతకంతో వారికి ఇవన్నీ నిలిచిపోనున్నాయి.

## కష్టపడి గెలిస్తేనే...వర్మ ట్వీట్ వైరల్!

వర్మ పవన్ కళ్యాణ్ గెలుపు కోసం గత ఎన్నికల్లో తాను చేసిన ప్రచారానికి సమంధించిన వీడియోలు మొత్తం ఉన్నాయి. తమాషా ఏంటి అంటే ఇందులో ఎక్కడా పవన్ కళ్యాణ్ కనిపించలేదు. అంటే పడిన కష్టం అంతా వర్మదే అన్నట్లుగా ఈ వీడియోలు ఉన్నాయి. మరో వైపు చూస్తే ఈ ట్వీట్ కి పెట్టిన ట్యాగ్ అత్యంత చర్చనీయాంశంగా ఉంది. కష్టపడి గెలిస్తే అన్నది చాలా సంచలనాత్మకమైన వ్యాఖ్యగా ఉంది. దానికి అర్థాలు పరమార్థాలు అంతా వెతుకుతున్నారు తాను ప్రచారం చేశాను ఎంతో కష్టపడ్డాను అన్నట్లుగా వర్మ పెట్టినట్లుగా ఈ ట్వీట్ ఉందని పవన్ కష్టపడలేదని కూడా కోరి చెప్పినట్లుగా ఉందని అంటున్నారు. ఇక పిఠాపురం వర్మకు బ్రహ్మాండమైన అనుచర గణం ఉంది. ఆయన 2014లో ఇండిపెండెంట్ గలిచారు అంటేనే ఆయన సొంత బలం చాలానే ఉంది అని అర్థం కదా. దాంతో వారంతా ఆయన పెట్టిన ట్వీట్ కి మద్దతుగా కామెంట్స్ పెడుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే పిఠాపురం వర్మ ఈ ట్వీట్ వెనక సమయం సందర్భం కూడా ఉన్నాయని అంటున్నారు. ఆయన పిఠాపురం నుంచి పోటీకి సర్వం సిద్ధం చేసుకున్న వేళ లాస్ట్ మినిట్ లో పవన్ వచ్చి పొత్తులో ఆ సీటు తీసుకున్నారు. దాంతో వర్మ తన కోసం కాకుండా పవన్ కోసం ఎంతో శ్రమించి పనిచేశారు. ఆ తరువాత ఆయనకు చంద్రబాబు పవన్ ల నుంచి హామీ ఒకటి లభించింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చక తొలి ఎమ్మెల్సీ సీటు వర్మకే ఇస్తామన్నది ఆ హామీ. తీరా చూస్తే వర్మకు హ్యాండ్ ఇచ్చారని అంటున్నారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లైన్ క్లియర్ !

నిర్ణయించింది. ఫలితంగా వాళ్ల వీఆర్ఎస్ అమలు ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. వీఆర్ఎస్ తీసుకోనున్న 1,140 మంది ఉద్యోగుల ఆర్థికపరమైన సెటిల్మెంట్ల కోసం కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ 500 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇప్పటివరకు ఈ 1,140 మంది ఉద్యోగులు ఎంత కాలం నుంచి స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తోన్నారు? వాళ్ల సర్వీస్ కాల వ్యవధి ఇంకా ఎంత కాలం మిగిలివుంది? అనే అంశాలను ప్రాతిపదికగా తీసుకుని వారికి ఆర్థిక సెటిల్‌మెంట్లు చేస్తుంది యాజమాన్యం. దీనికి అనుగుణంగా చెల్లింపులు ఉంటాయి.

## అధికారుల షాక్ !

తొలగించేందుకు అక్కడ ఉన్న ఉన్నతాధికారులు అంగీకరించకుండా జీవీరెడ్డి ఆదేశాల్ని పక్కనబెట్టేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ ప్రెస్ మీట్ పెట్టిన జీవీ రెడ్డి.. తాను బాధ్యతలు తీసుకున్న దగ్గరి నుంచీ ఏం జరుగుతుందో కుండబద్దలు కొట్టేశారు.ఏపీ ఫైబర్ నెట్ కు 78 వేల కి.మీ.ఆప్టికల్ కేబుల్ ఉందని, ఫైబర్ నెట్ కు ప్రతీ రోజు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వెల్లడించారు. ఐఏఎస్ దినేష్ కుమార్ ఆగస్టులో చార్జ్ తీసుకున్నారని, చార్జ్ తీసుకున్న తర్వాత ఒక్క రోజు కూడా ఫైబర్ నెట్ పై ఫోకస్ చేయలేదని ఆయన ఆరోపించారు. ఆయన గత అధికారులతో కుమ్మక్కు అయ్యారా అన్న సందేహం వస్తోందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఫైబర్ నెట్ కు ఒక్క రూపాయి రాలేదన్నారు. ఒక్క కొత్త కనెక్షన్ ఇవ్వలేదన్నారు. దీనికి కారణమైన ముగ్గురు అధికారులకు నోటీస్ పిరియడ్ ఇవ్వాలని నిర్ణయించారు. సత్యరామ భరద్వాజ(చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్), సురేష్( బిజినెస్ హెడ్), శశాంక్ హైదర్ ఖాన్(ప్రొక్యూర్ మెంట్ ఆఫీసర్ ) సేవలు ఫైబర్ నెట్ కు అవసరం లేదని నిర్ణయించి వారిని తొలగిస్తున్నట్లు జీవీ రెడ్డి ప్రకటించారు. గతంలో తొలగించిన వారిని ఇంత వరకు విధుల నుంచి టెర్మినేట్ చేయలేదని కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆదేశాలు అమలు చేయడానికి అధికారులకు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు.

## టీ స్టాల్ క్లోజ్

టీ స్టాల్ పై ఆ జిల్లా కలెక్టర్ తన ప్రతాపం చూపించారు. ట్రేడ్ లైసెన్స్ లేదనే సాకుతో... ఆ షాపుపై మున్సిపల్ అధికారుల చేత దాడి చేయించి మూసి వేయించారు. దీనిపై కేటీఆర్ సైతం స్పందించి అధికారులపై ఫైరయ్యారు. అసలేం జరిగింది? టీ స్టాల్ కూల్చివేతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎందుకు రియాక్టయ్యారు? సిరిసిల్ల నియోజకవర్గంలో బత్తుల శ్రీనివాస్ అనే వ్యక్తి టీ స్టాల్ పెట్టుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నాలుగేళ్లుగా బతుకమ్మ ఘాట్ వద్ద 'కేటీఆర్ టీ స్టాల్' పేరుతో టీ దుకాణం నిర్వహిస్తున్నాడు. కేటీఆర్ పై అభిమానంకో స్టాల్ పై బోర్డుపై కేటీఆర్ ఫొటోను కూడా పెట్టుకున్నాడు. అయితే ఈ టీ దుకాణాన్ని మున్సిపల్ అధికారులు దాడి చేసి మూసివేయించారు. ఇదేంటని ప్రశ్నిస్తే....కలెక్టరే ఖాళీ చేయించాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. ట్రేడ్ లైసెన్స్ లేదని మూసివేయమన్నారని అధికారులు చెబుతున్నారు. కానీ తన స్టాల్ పై కేటీఆర్ పేరు, ఫొటో పెట్టుకున్నందుకే దుకాణాన్ని మూసివేయించారని బాధితుడు శ్రీనివాస్ ఆరోపిస్తున్నాడు. అయితే, ట్రేడ్ లైసెన్స్ లేకపోవడం వల్లే దుకాణాన్ని మూసివేసినట్లు అధికారులు చెబుతున్నారు. కలెక్టర్ కావాలనే కక్ష గట్టి తన టీస్టాల్ బలవంతంగా మూసివేయించాడని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## హైకోర్టు బెంచ్

భాగంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. చంద్రబాబు సర్కారుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు అండ ఉండటంతో హైకోర్టు ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుమతులు సాధించవచ్చని భావిస్తోంది. ఇందులో భాగంగానే హైకోర్టుకు లేఖ రాసింది. మరోవైపు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై కర్నూలు కలెక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయవాదులు తాండవ యోగేశ్, తురగా సాయిసూర్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణకు వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ విచారణ సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది. కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని హైకోర్టు ఓ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక వచ్చే వరకు వేచిచూడాలని హైకోర్టు పిటిషనర్లను సూచించింది. కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరూ ఊహించలేరు కదా? అంటూ వ్యాఖ్యానించింది. ఆ నివేదికను ఫుల్ కోర్టు ముందుపెట్టి బెంచ్ ఏర్పాటుపై ఓ నిర్ణయానికి వస్తామని స్పష్టం చేసింది. గుంటూరులో హైకోర్టు బెంచ్ కోసం 1993లో న్యాయవాదులు 103 రోజులపాటు ఆందోళన చేసిన విషయాన్ని గుర్తుచేసిన పిటిషనర్లు.. ఆ సమయంలో బెంచ్ ఏర్పాటును అప్పటి సీజే తిరస్కరించారని కోర్టుకు నివేదించారు. అయితే ప్రభుత్వం లేఖ రాసినంత మాత్రాన అది తుది నిర్ణయం అవ్వదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఏపీ న్యాయశాఖ కార్యదర్శి గత ఏడాది అక్టోబరులో హైకోర్టు రిజిస్ట్రార్ కు రాసిన లేఖలో కర్నూలు బెంచ్ ప్రస్తావన ఉందని పిటిషనర్లు వివరించారు. ఆ లేఖ ప్రకారం న్యాయవ్యవస్థ అధికారాల్లోకి ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లే ఉందని పిటిషనర్లు ఆరోపించారు. అయితే దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ముఖ్యమంత్రి, న్యాయశాఖ కార్యదర్శి నిర్ణయాలకు తాము కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందో, లేదో అధ్యయనం చేస్తామని వెల్లడించింది. ఇతర రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయో నివేదిక తెప్పించుకున్నామని పేర్కొంది. బెంచ్ ఏర్పాటు విషయంలో స్వతంత్రంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది.

## వంశీపై థర్డ్ డిగ్రీ : టెన్షన్లో వైసీపీ!

కిడ్నాప్ కేసులో వంశీని కస్టడీకి తీసుకోవాలని పోలీసులు వేసిన పిటిషన్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. వంశీని కస్టడీకి అప్పగించాల్సిన అవసరం లేదని, ఆయనను పోలీసు కస్టడీకి అప్పగిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశాలు ఉన్నాయని వంశీ తరపు న్యాయవాదులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వంశీ ఎపిసోడ్ లో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ క్షణక్షణం టెన్షన్ కు గురి చేస్తోందని అంటున్నారు. టీడీపీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టు అయి ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండు ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వంశీ చుట్టూనే రాష్ట్ర రాజకీయం తిరుగుతోంది. కిడ్నాప్ కేసుకు ముందు వంశీపై ప్రధానంగా రెండు కేసులు నమోదయ్యాయి. వంశీపై మొత్తంగా 16 కేసులు ఉన్నా, గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి, ఆ తర్వాత కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ ను కులం పేరుతో దూషించిన కేసే అందరినీ అటెన్షన్ కు గురిచేసింది. అయితే టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్న వంశీ, అట్రాసిటీ కేసులో మాత్రం బెయిల్ తెచ్చుకోలేకపోయారు. ఈ లోగా బాధితుడు సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే ఆరోపణలతో అరెస్టు అయ్యారు. అయితే ఆయనను కస్టడీకి అప్పగించాలని విజయవాడ పడమట పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆయన తరపు న్యాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రధాన టార్గెట్ గా ప్రచారంలో ఉన్న వంశీకి ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదిస్తున్నారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి సమయంలో ఆయన అక్కడ లేరని, ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ ఎవరో తనకు తెలియదని చెబుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో ఆయనపై కేసు నమోదు చేయడం, కస్టడీకి ఇమ్మని కోరడంలో అర్థం లేదని పొన్నవోలు వాదిస్తున్నారు. తన వాదనలకు మద్దతుగా పలు తీర్పులను ఆయన కోర్టుకు నివేదించారు. అయితే ఇదే విషయమై కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడిన పొన్నవోలు.. వంశీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మహిళల పథకంకు ముహూర్తం ఖరార్

ధన్‌కర్ సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. ఆ వెంటనే ఆమె లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిశారు. తనకు మద్దతు ఇస్తోన్న శాసన సభ్యుల సంతకాలతో కూడిన లేఖను అందజేశారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనితో కొత్త ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఢిల్లీ రాజ్ నివాస్ విడుదల చేసింది. రేఖా గుప్తాతో పాటు మరో ఆరుమంది- మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, ఆతిష్ సూద్, మన్జీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్.. మంత్రులుగా ప్రమాణం చేస్తారు. ఈ నేపథ్యంలో వాళ్లంతా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తోన్నారు. కొద్దిసేపటి కిందటే రేఖా గుప్తా విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఢిల్లీలోని అర్హులైన ప్రతి మహిళకూ 2,500 రూపాయలను అందజేసే పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత దీనికి సంబంధించిన తొలి ఫైలుపై సంతకం చేస్తానని అన్నారు. ప్రతినెలా 2,500 రూపాయల మొత్తాన్ని అర్హులైన ప్రతి మహిళ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తామని రేఖా గుప్తా తెలిపారు. కొత్త మంత్రివర్గం తొలి సమావేశంలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదిస్తామని అన్నారు. అలాగే- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, వాటికే తొలి ప్రాధాన్యత ఉంటుందనీ స్పష్టం చేశారు.

## మీకు ఆ దమ్ముందా - షర్మిల సవాల్..!!

ఉన్నదెవరో.. పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నది ఎవరో... రాష్ట్ర ప్రజానీకానికి తెలు సు. 5 ఏళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని ఎద్దేవా చేసారు. 11 సీట్లకు పరిమితం ప్రజల సంపదను ప్యాలెస్ కి మళ్లించుకున్నారు. 5 ఏళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారు. పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని ఎద్దేవా చేసారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారు. చివరికి ప్రతిపక్ష హోదా లేకుండా బుద్ధి చెప్పారు. మిర్చి రైతుల కష్టాలపై మీకంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది కాంగ్రెస్ పార్టీ. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రం నుంచి వెంటనే నిధులు తేవాలని అడిగింది కాంగ్రెస్ పార్టీ. సూపర్ సిక్స్ లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలు వెంటనే అందించాలని కోరింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. తేల్చి చెప్పండి ప్రతి నెల కూటమి హామీలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్ళే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్ళాలని డిమాండ్ చేశామని గుర్తు చేసారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని అడిగామని పేర్కొన్నారు. అసెంబ్లీకి వెళ్ళే అంశంపై మీ పాలసీ ఏంటో చెప్పండని డిమాండ్ చేసారు. అసెంబ్లీకి వెళ్ళకపోతే వెంటనే రాజీనామాలు ప్రకటిం చండని సవాల్ చేసారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్ లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసింది. దమ్ముంటే మా ప్రశ్నలకు సమాధానం చెప్పండి..అంటూ షర్మిల పేర్కొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ ఫిబ్రవరి/21/2025

www.viswamvoice.com




### అభయారణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీపై

# వివరాలు సమర్పించండి

## జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం ఫిబ్రవరి 20: కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యం పరిధిలో వివిధ శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివరాలను పొందు పరుస్తూ ఎకో- సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీకి నిర్దేశత ప్రొఫార్మాలో వివరాలను సూచనలతో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు కాకినాడ జిల్లా అటవీ శాఖ అధికారి డి రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి కోరంగి వైల్డ్ లైఫ్ అభయారణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీపై అటవీ, రెవెన్యూ, మత్స్య, భూగర్భ జలాలు, పశు సంవర్ధక, ఉద్యాన, సర్వే ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పర్యావరణ రక్షణను పరిరక్షించడానికి ప్రభుత్వంచే గుర్తించబ డిన ప్రాంతమని, జాతీ య పార్కులు, వన్య మృగ అభయారణ్యాలు వంటి రక్షిత ప్రాంతాల చుట్టూ జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థలను సహజ వనరులను సుస్థి రాభివృద్ధిని కనిష్ట పర్యావరణ ప్రభావాన్ని నిర్ధారిస్తూ పర్యావరణ టూరిజం వంటి పర్యా వరణ అనుకూల కార్య క్రమాలను అనుమతిం చడం జరుగుతుంద న్నారు. కోనసీమ జిల్లా పరిధిలో ఎకో సెన్సిటివ్ జోన్ సరిహద్దు 50 మీటర్ల నుండి సముద్రం లోపల ఐదు కిలోమీటర్ల పరిధి జిల్లాలో 12 కిలో మీటర్ల పొడవునా ఎకో సెన్సిటివ్ జోన్ ఉందని తెలిపారు. కేవలం కాట్రేనికోన మండలం బ్రహ్మ సమాజం, ఐ పోలవరం మండలంలో గుత్తిన దీవి, రెవెన్యూ గ్రామాల పరిధిలో జోన్ ఉందని సంబంధిత అధికారులు సామాజిక ఆర్థిక పరిస్థితులు జీవ నశైలి కార్యకలాపాలు సైంటిఫిక్ మ్యాపులు వంటి అంశాలను మూడు పారామీటర్ల వారీగా రూపొందించి మార్చి 15 నాటికి డ్రాఫ్ జోనల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి సమర్పించాలని ఆదే శించారు ఎకో సెన్సిటివ్ జోన్ 2021లో నోటిఫై అయిందని దాని ప్రకారం జోన్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు ఈ జోన్ పరిధిలో ఉన్న టూరిజం, మత్స్య రంగం, వాటి అనుబంధ పరిశ్రమలు డ్రైన్లు, రోడ్లు, కాలువలు వ్యవసాయం ఉద్యానం ద్వారా ప్రస్తుతం పొందు తున్న జీవనోపాదుల ఆ ధారంగా ముసాయిదాను తయారు చేయాలని సూ చించారు. ఈ సందర్భంగా డీఎఫ్వో రవీంద్రనాథ్ రెడ్డి కోరంగి వైల్డ్ లైఫ్ అభయా రణ్యం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీ ఆవశ్యకత ను సభ్యులకు వివరించా రు. అభయారణ్యం బయట ఉన్న సరిహద్దు నుంచి వివిధ ప్రదేశాలను కలుపుతూ 12 కిలోమీ టర్లు పొడవునా ఎకో -సెన్సిటి వ్ జోన్ ఉందన్నారు. ఈ జోన్ వల్ల వన్యప్రాణల స్వేచ్ఛకు, మునుగడకు మరింత భద్రత ఏర్పడు తుందన్నారు. పర్యావ రణ సమతుల్యత నెలకొని పచ్చదనం పెపొందడంతో పాటు సేంద్రియ వ్యవసాయానికి అవకాశం ఉంటుందన్నా రు. ఈ జోన్ పరిధిలో వర్షపు నీటిని వివిధ పద్ధతుల్లో నిలువ చేసు కుని జంతువులకు




త్రాగునీటి నీటి సమస్య లేకుండాచేయవచ్చునని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో తిరువనంత పురం సెంటర్ ఫర్ ఎన్వి రాన్మెంట్, డెవ లప్మెంట్ వారు ఎకో-సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నార ని దీనికి సంబంధించి సంబంధిత శాఖల అధికారులు సంయు

క్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు తో పాటు సూచనలు, సలహాలు అందించి ఎకో-సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారిలో భాగస్వా మ్యం కావాలని అధికా రులకు సూచించారు. కొత్తగా ఉన్న ప్రతిపాదన లు చేర్చరాదని సూచిం చారు భవిష్యత్తులో ఏవై నా పరిశ్రమలు జోన్ పరి ధిలో నెలకొల్పాలంటే పూర్తిస్థాయి అనుమతు లు పొందడంతోపాటు పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం వ్యర్థాలను శుద్ధిచేసి ఆ యొక్క నీటిని జోన్లోకి విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. పర్యావరణానికి వన్యప్రాణులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్పు వాటిల్లే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. మొట్టమొదటి సారిగా జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీ కాకినాడ కోనసీమ జిల్లాలలోనే జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో హైదరా బాద్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ డెవల ప్మెంట్ రీజినల్ డైరెక్టర్ డా కె జయచంద్రజీ, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్ వెంకట్రావు డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డ్రైనేజీ ఇంజనీర్ ఎం వి వి కిషోర్ కోరంగి వైల్డ్ లైఫ్ అటవీ అధికారి అధికారులు పాల్గొన్నారు.

### పౌరసరఫరాల అధికారులు నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు నియంత్రణలో

# కీలక భూమిక పోషించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఫిబ్రవరి 20: మార్కెటింగ్ పౌరసరఫరాల అధికారులు నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు నియంత్రణలో కీలక భూమిక పోషించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు పౌర సరఫరాలు మార్కెటింగ్ శాఖ ఎస్టేట్ అధికారులతో ధరల నియంత్రణ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా ఏర్పాటు చేసిన రైతు బజార్ మూలంగా బయటి మార్కెట్లో ధరలు తగ్గుముఖం పట్టాయని రైతు బజార్ నిర్వహణ తీరును మరింత మెరుగుపరుస్తూ అన్ని రకాల నిత్యావసరాలు కూరగాయలు ఒకే చోట లభించేలా పాటుప డాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో ఒకే రకమైన సరసమైన ధరలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. తాజాగా వినియోగదారులకు కూరగాయలు అందిస్తూ కూరగాయల పండించే రైతులు నేరుగా రైతు బజార్లో గిట్టుబాటు ధరలు పొందాలని మధ్యవర్తులను ఆశ్రయించరాదని ఆమె స్పష్టం చేశారు. తూనికలు కొలతల్లో వ్యత్యాసాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని ఆమె స్పష్టం చేశారు. గ్యాస్ డెలివరీ వ్యక్తులు గ్యాస్ సిలిండర్ కు అధికంగా డెలివరీ ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రజా సంతృప్తే గీటు రాయిగా అధికారులందరూ పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని కె.విశాలాక్షి, డీఎస్ఓ ఏ ఉదయ భాస్కర్, పౌర సరఫరాల సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ రాజేష్, ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

### నన్నయ వీసీగా ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

# బాధ్యతలు స్వీకరణ

## విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్రంలో తొలి గిరిజన మహిళ వీసీ కావడం హర్షనీయం



**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశ్వవిద్యాలయ ఉపకులపతిగా మొట్టమొదటి సారి గిరిజన మహిళను నియమించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలని, తొలి గిరిజన మహిళా విసిగా తాను బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని, అందరి సహకారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వీసీ ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన వీసీగా ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ గురువారం బాధ్యతలను స్వీకరించారు. విశ్వవిద్యాలయాని కి వీసీ హోదాలో ఆచార్య ప్రసన్నశ్రీ తొలిసారిగా విశ్వవిద్యాలయానికి రావడంతో విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా విశ్వవిద్యాలయ చాళుక్య ద్వారం వద్ద ఉన్న నన్నయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత ఎన్.సి.సి.వారి గార్డ్ ఆఫ్ హానర్ ను స్వీకరించి, వీసీ ఛాంబర్ కు వచ్చి వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రార్థనలతో వీసీ బాధ్యతలను స్వీకరించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు వీసీ కి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. క్యాంపస్ లోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలలకు చెందిన అన్ని విభాగాల అధ్యాపకులు విభాగాల వారికి వీసీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ క్యాంపస్, తాడేపల్లిగూడెం క్యాంపస్ కు చెందిన అధ్యాపకులు మరియు ఉభయ గోదావరి జిల్లాల్లోని నన్నయ అనుబంధ కళాశాలలకు చెందిన వారు వీసీకి శుభాకాంక్షలు అందించారు. అనంతరం వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మీడియా మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి గా నియమించిన ప్రభుత్వానికి, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నాయకులకు, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తాను సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం కోడల్ని అని, ఈ ప్రాంత విశ్వవిద్యాలయానికి వీసీగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. చదువుకోవడమే కష్టంగా ఉండే గిరిజన ప్రాంతం నుండి వచ్చి ఎన్నో కష్టాలను అధిరోహించి నేడు వీసీగా ఎదిగానని, విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో కష్టాలను అధిరోహించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. 23 సంవత్సరాలు ప్రొఫెసర్ గా అనుభవం ఉన్న ఏకైక మహిళగా తాను ఉన్నానని, గిరిజన బిడ్డగా ఎన్నో కష్టం విలువ తెలుసునని అన్నారు. తోటి మనిషికి సహాయం చేయడానికి ముందు ఉంటానని, శక్తివంచన లేకుండా కష్టపడి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావిధానాలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ విద్యార్థులకు అందిస్తామని చెప్పారు. సాహిత్యం,కళలుపై తనకు మక్కువ ఎక్కువ అని సాంస్కృతిక రాజధాని అయిన రాజమంహేంద్రవరంలో వాటిని ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్,విశ్వవిద్యాలయ అధికారులు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### జగన్... ఐదేళ్ల పాలనలో

# రైతు సంక్షేమాన్ని శూన్యం చేసావు

రైతులు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

గుంటూరు మిర్చి యార్డులో పరామర్శ పేరుతో జగన్ రైతులపై దండయాత్ర చేశాడు

ఎమ్మెల్సీగా పేరాబత్తుల భారీ మెజారిటీతో గెలుపు ఖాయం.. పాత్రికేయుల సమావేశంలో మంత్రి నిమ్మల





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** జగన్ ఐదేళ్ల పాలనలో రైతు సంక్షేమాన్ని శూన్యం చేశావు, రైతుల గురించి, వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత వైసీపీ అధ్యక్షుడు జగన్ కు లేదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కూటమి నేతలతో గురువారం హోటల్ లా హాస్పిన్ లో ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పంటలకు ఇన్సూరెన్స్ చేయించాలని తెలియని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. గుంటూరు మిర్చి యార్డులో పరామర్శ పేరుతో జగన్ రైతులపై దండయాత్ర చేశాడని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న ఐదేళ్ళు పరదాల చాటున దాకొన్న జగన్ పదవి కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి రావడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము పోటీ చేయడంలేదు కాబట్టి తమకు ఎన్నికల కోడ్ వర్తించదని చెబుతున్న జగన్ ముఖ్యమంత్రి ఎలా అయ్యాడో అర్థంకావడం లేదని ఆక్షేపించారు. సీఎంగా ఉన్న సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేక పోయాడని, చంద్రబాబు నాయుడు రూ. 20 వేలు ఇస్తే దానిని జగన్ రూ.16 వేలకు తగ్గించాడని తెలిపారు. చంద్రబాబు గతంలో రైతులకు వ్యవసాయ పరికరాలు రూ.50 శాతం సబ్సిడీపై ఇచ్చారని, జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం బరకం కొనడానికి కూడా రైతులకు సబ్సిడీ ఇవ్వలేదని గుర్తు చేశారు. రైతు సంక్షేమానికి జగన్ చేసింది శూన్యమని మంత్రి రామానాయుడు ఎండగట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందని విమర్శించారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా నశించాయని, కక్షలు, కార్పన్యాలు, కూల్చి వేతలు విధ్వంసాలతోనే పాలన సాగిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు క్రమక్రమంగా అమలు జరుపుతూ, జగన్ చేసిన పాపాలు ప్రక్షాళన చేస్తూ కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని వివరించారు. సామాజిక పింఛన్లు రూ. 3000 నుంచి 4000 కి పెంచి ఇస్తున్నామని, 20 లక్షల మంది కి ఉద్యోగాలు కల్పించే విషయమై వడి వడి అడుగులు పడుతున్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామికీకరణ విస్తృతం చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు శాయశక్తుల కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అతుకుల బొంతగా అధ్వానస్థితికి చేరిన రాష్ట్ర రోడ్లను, ఇచ్చిన మాట ప్రకారం కూటం ప్రభుత్వం అనతి కాలంలోనే మరమ్మతులు చేసి చూపించిందని చెప్పారు. గత ఐదేళ్లు ఉదయం పేపర్ కంటే ముందే పోలీసులు తమ ఇళ్లకు వచ్చి కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలన రాష్ట్రానికి శాపంగా మారిందని, శాఖలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగి వరకు విధులు ఎలా చేయాలో మర్చిపోయారని పేర్కొన్నారు. డెల్టాకు సంబంధించి గత ఐదేళ్లు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం రైతులకు సమృద్ధిగా నీరు అందిస్తోందని వివరించారు. రాష్ట్రానికి నిధుల కొరత ఉందని,అయినా దానిని అధిగమించి ముందుకు వెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, పోలవరాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఢిల్లీలో పాటిల్ తో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారని, కేంద్ర సహకారం కూడా తీసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని మంత్రి నిమ్మల ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే టీ వి రామారావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఆయా నియోజకవర్గాల పరిశీలకులు,వివిధ నియోజక వర్గాల నుంచి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల అదుపులో

# పేకాట రాయులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాట రాయులను అదుపులోకి తీసుకున్నట్లు రాయవరం ఎస్సై డి సురేష్ బాబు స్థానిక విలేకరులకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని సోమేశ్వరం గ్రామంలో గురువారం కొందరు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంపై ఎస్సై తన సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట సిబిరంపై దాడి చేసి అనసూరి ప్రసాద్, మిరియాల సత్యనారాయణ, గుర్రపు వీర రాఘవులు, గండు సాంబమూర్తి, దంగేటి విష్ణు లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి పేక ముక్కలు, 5,600/-రూపాయలు నగదు స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

### పేరాబత్తులను

# విజయం తధ్యం

## మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

## పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం విజయం తధ్యమని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఆయన్ను అధిక మెజార్టీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వారి వాణిని మండలిలో వినిపించి పట్టభద్రుల సమస్యలను దూరం చేసే సత్తా పేరాబత్తుల రాజశేఖరానికి ఉందన్నారు. అందుకే పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదుట 1 నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని గ్రాడ్యుయేట్లను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కోరారు. ఆయన వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన

## ఒకరికి మందులు వితరణ

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** అభాగ్యులకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో నలుగురు విద్యార్థులకు,అనారోగ్యంతో బాధపడుతున్న ఒకరికి నెల సరిపడే మందులను వారి భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున పరిశీలకులు బత్తుల తాతబాబు తదితరులతో కలిసి అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బాధల్లో ఉన్న వారికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వంచడం చేస్తున్నామన్నారు. ఇక తమ కూటమి ప్రభుత్వం కూడా ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగంగానే లక్షలాది మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరోగ్య ఖర్చులు నిమిత్తం సహకారాన్ని అందిస్తోందన్నారు. సిటీ నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వందలాది మందికి అందించడం జరిగిందన్నారు. ఇంకా సుమారు రూ. 60 లక్షలకు సంబంధించి 52 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో ఛాంబర్ అధ్యక్షులు తవ్వారాజా, టీడీపి నాయకులు మజ్జి మణికంఠ, యర్రంశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణానికి హాని కలిగించే విధంగా అక్రమ ఆక్వా చెరువులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అక్రమ ఆక్వా చెరువులు కారణంగా పర్యావరణం దెబ్బ తిని కాలుష్యంతో సమస్యలు ఎదురవుతున్నాయి.కొత్తపేట నియోజక వర్గంలో అవిడి, పలివెల ,గంటి, ఈతకోట తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా చెరువులు నిర్మాణం జరిగింది. పర్యావరణానికి హాని కలిగించే విధంగా చెరువులు ఉంటున్నాయని భావించి జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది వాటిని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలియజేశారు.



## మానవత్వం చాటుకున్న ఆదర్శ ఆంధ్ర యూత్ కువైట్ పాడర్స్

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** రాజోలు నియోజకవర్గం పితాపురం గ్రామానికి చెందిన యాగాడి రవి వరలక్ష్మి దంపతులకు 10 సంవత్సరాలు గల సూర్య కుమారుడుకి ప్రేగు వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్ళితే డాక్టర్ కురోడు ప్రేగు కుళ్ళినది అని వెంటనే ఆపరేషన్ చేయాలనీ చెప్పటంతో సూర్య తల్లితండ్రులు దాతలు సహాయం కోరడమైనది. అయితే విషయం తెలుసుకున్న చొప్పల విజయ్ పౌల్, షాలేమ్, ఆదర్శ ఆంధ్రా యూత్ - కువైట్ పొండర్స్ మోకా స్వామి, ఇంజేటి కృష్ణకుమార్‌కి తెలియజేయడంతో వారు కార్యనిర్వాహక వర్గము కార్యవర్గము సలహాదారులు సభ్యులతో చర్చించి సూర్యకు రు.10,000 అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించుటకు నిర్ణయించుకొని,ఈ మొత్తాన్ని అంతర్వేదిపాలెం సర్పంచ్ సురేంద్ర మరియు గ్రామస్తులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈద. రవి రెడ్డి సహదేవ్.తాడి, ఇంజేటి శ్యామ్, కోనాపల్లి వెంకటేశ్వరరావు మండపాటి బుజ్జి తోటే జానుబాబు నల్లి సుధీర్ పెదపాటి మోహన్ దాస్ పాల్గొన్నారు.





శుక్రవారం 21/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## సామాజికవేత్త బాబ్జి మృతి తీరని లోటు

**- వైఎస్సార్ సిపి నేత రమణారావు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ వన్నె చింతలపూడి కి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, ఉద్యమకారులు, అంబేద్కర్ ఫేలోషిప్,ఆంధ్ర శ్రీ, నంది అవార్డు ల గ్రహీత అంబేద్కర్ వాది పచ్చిమాల బాబ్జి మృతి తీరని లోటని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్ సిపి నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం వన్నెచింతలపూడి లోని బాబ్జి కుటుంబాన్ని రమణారావు పరామర్శించారు. బాబ్జి చిత్రపటానికి రమణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ బాబ్జికుమారుడు సిపిఎం నాయకులు వసంత కుమార్ గత ఏడాది ఆకస్మిక మృతి చెందారని బాబ్జి ఆయన కుమారుడు వసంత కుమార్ కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం పేద వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారని కొనియాడారు.బాబ్జి కుటుంబ సభ్యులకు రమణారావు తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.బాబ్జి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గంటా లక్ష్మీప్రసాద్,పందిరి సుబ్బరాజు, పడమట శ్రీనివాసరావు,కందేరి వెంకటరమణ, పరమట రాజేష్, మోర్త అవినాష్, పరమట అశోక్, కుంచే అర్జున్,పచ్చి మాల శివ తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలపై ఏర్పాట్లు పూర్తి చేయాలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నఎపిపిఎస్సి గ్రూపు-2 మెయిన్ రాత పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్ అన్నారు. ఈపరీక్షల నిర్వహణపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఎపిపిఎస్సి చైర్మన్ ఎ అనురాధతో కలసి ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తుతో పాటు ఇతర ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్లు ,ఎస్పిలను ఆదేశించారు.13 పాత జిల్లా కేంద్రాల్లోని 175 పరీక్షా కేంద్రాల్లో ఈపరీక్షలను నిర్వ నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసు కోవాల్సిన చర్యలపై ఇప్పటికే మార్గదర్శకాలను జిల్లాలకు పంపడం జరిగిందని వాటిని పూర్తిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు 92వేల 250 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పరీక్షలు సజావుగా జరిగేందుకు వీలుగా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ముందుగా ఎపిపిఎస్సి చైర్మన్ ఎ అనురాధ గ్రూపు-2 మెయిన్ పరీక్షల ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ పాత 13 జిల్లా కేంద్రాల్లోని 175 పరీక్షా కేంద్రాల్లో ఈపరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పేపర్-1 రాత పరీక్ష ఉంటుందని అభ్యర్ధులు ఉ.9.30 గం.లలోపు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఉ.9.45 గం.లకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేయాలని ఆలస్యంగా వచ్చిన ఎవరినీ లోనికి అనుమతించ కూడదని స్పష్టం చేశారు. అదే విధంగా మధ్యాహ్నం 3గం.ల నుండి 5.30 గం.ల వరకూ పేపర్-2 పరీక్ష ఉంటుందని అభ్యర్ధులు మధ్యాహ్నం 2.30 గం.లలోగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని 2.45 గం.ల కు ఆపరీక్షా కేంద్రాలా గేట్లను మూసివేసి ఆతర్వాత ఎట్టి పరిస్థితు ల్లోను అభ్యర్థులెవరినీ లోనికి అనుమతించకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రూపు-2 మెయిన్ పరీక్షలకు సం బంధించి సోషల్ మీడియాలో పరీక్షలు వాయి దా పడతాయని, ఇతర దుష్ప్రచారం జరుగు తోందని అటువంటివేమీ అభ్యర్థులు నమ్మవద్దని ఎట్టి పరిస్థితుల్లోను ఈనెల 23వ తేదీన ఈపరీక్షలను సజావుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చైర్మన్ అనురాధ స్పష్టం చేశారు. అలాగే పరీక్షా కేంద్రాలకు 100 మీట ర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు. పరీక్ష హాల్లోకి మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచీలు తదతర పరికరాలను ఎట్టి పరిస్థితు ల్లోను లోనికి అనుతించరాదని తెలిపారు. అంతేగాక అవసరమైన మేర పరీక్షా కేంద్రాల్లో సిసిటివి కవరేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ అనురాధ కలక్టర్లకు సూచించారు. రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎక్కడైనా సోషల్ మీడియా లేదా ఇతర ప్రచార మాధ్యమాల్లో నకిలీ వార్తలు ప్రసారం చేస్తే వెంటనే స్పందించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లకు సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 మోడల్ సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, జిల్లా వారీగా కర్సెప్షన్ ట్రాకింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ కలెక్టర్ కార్యాలయం లోని కోర్టుహాల్ నుండి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె వెంకటరావు, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్ వెంకటరావు, సెక్షన్ అధికారులు బీవీ నవ్యజ్యోతి, ఎం మాధవిలత, ఎ దేవ సహాయం, సీపీవో పి త్రినాథ్, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ అధికారి కె కరుణాకర్ బాబు, ఇతర శాఖల చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ప్రజా రవాణా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ హఠాన్మరణం

**నివాళులు అర్పించిన రాజకీయ నాయకులు**





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురానికి చెందిన విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ ఈరోజు ఉదయం గుండె పోటుతో మరణించారు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ ఈయన కుమారుడు. ఆయన హఠాన్మరణం పట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు దిగ్భ్రాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, కోనసీమ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షులు అల్లాడ శరత్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, మాజీ కౌన్సిలర్ వెలిగట్ల లక్ష్మణరావు, కంచిపల్లి అబ్బులు, పబ్బినీడి సత్యనారాయణ, కల్వకొలను వెంకటరమణ, డాక్టర్. విష్ణుమూర్తి, రవి, పచ్చిగోళ్ళ రాజా, పట్నాల రమణ మరియు పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టింగ్స్ పెట్టిన యెడల కఠినమైన చర్యలు

**- యస్‌డిపిఒ సుంకర మురళీమోహన్**






**కొత్తపేట, రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట పోలీస్ సబ్ డివిజన్ రాజోలు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 500 మంది చైతన్య కాలేజీ విద్యార్థిని, విద్యార్థులతో కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు, ఐపిఎస్ వారి ఉత్తర్వులు ప్రకారం అడిషనల్ ఎస్పీ ప్రసాద్ ఆధ్వ ర్యంలో కొత్తపేట.యస్ డి పి ఒ, సుంకర మురళీమోహన్ ఉమెన్స్ సేఫ్టీ సోషల్ మీడియా పోస్టింగ్స్ సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ హ్యాబిట్స్‌ల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో చైతన్య కాలేజీ ప్రిన్సిపల్ ఆదినారాయణ, సిబ్బంది మరియు ట్రైనింగ్ డిఎస్పి ప్రదీప్తి, రాజోలు సిఐ సిఐ నరేష్ మరియు సర్కిల్ ఎస్ఐలు పాల్గొన్నారు. సోషల్ మీడియా లో అనవసరమైన, అసభ్యకరమైన ,ప్రజలను రెచ్చగొట్టే విధంగా మరియు శాంతి భద్రతలకు విఘాతం, కలిగించే విధంగా పోస్టింగ్స్ పెట్టిన యెడల కఠినమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగినదని తెలియజేశారు.

## హైవేలో నర్సరీ స్టాల్స్ ఆసక్తి చూపే వారిని గుర్తించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ రహదారిలో నర్సరీల స్టాల్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వాటి నిర్వహణ పట్ల ఆసక్తి ఉన్నవారిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధంచేయాలి. కడియం నర్సరీలు, ఫ్లవర్ మార్కెట్, స్వయం సహాయక సంఘాలు, చేనే త కుటుంబాలను గుర్తించి లీజు విధానంలో స్టాల్స్ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికార్లను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు ఆఫీసులో తన అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా పర్యాటక కమిటీ సమావేశంలో ఆమె ప్రతిపాదిత ప్రాజెక్టులను సమీక్షించి పలు సూచనలు చేశారు. వాటి అభివృద్ధికి వివిధ ఏజన్సీలను గుర్తించి ప్రత్యేక ప్రతిపాదనలతో అవసరమైన చర్యలు తీసు కోవాలని తెలిపారు. పొట్టిలంక నుంచి కడి యపులంక వరకూ జాతీయ రహదారిలో నిర్దిష్ట పరిమాణంలో స్టాల్స్ ఏర్పాటుచేసి అక్కడ నీరు, విద్యుత్, సీసీ కెమేరాల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఆసక్తి చూపించే వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

## కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుకి మాతృ వియోగం

**- కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుని పరామర్శించిన ఎమ్మెల్యే**





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కిమ్స్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాతృమూర్తి కలిదిండి లక్ష్మీ కాంతం మృతి పట్ల అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సంతాపం వ్యక్తం చేశారు. అమలాపురం కిమ్స్ కళాశాల కు వెళ్లి ఆమె మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు రంకిరెడ్డి కాశి కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించారు. కాశి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## 25లోగా భూ ఆధార్ చేయించుకోవాలి

**అంతర్వేది, విశ్వం వాయిస్ న్యూస్ :** సఖినేటిపల్లి మండలంలో ప్రతీ రైతు ఫిబ్రవరి 25వతేదీ లోపు భూ ఆధార్ చేయించుకోవాలని రైతులను వ్యవసాయాధికారి పీవీ నరసింహారావు కోరారు. అప్పనరామునిలంక గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి కోనసీమ జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ పథకాలకు సరైన లబ్ధిదారులను గుర్తించి పథకాలు వర్తింప చేసేందుకు భూ ఆధార్ అనే కార్యక్రమం తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో వ్యవసాయశాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమమని తెలిపారు. ఈ పథకం ద్వారా పీఎం కిసాన్ చెల్లింపు పెట్టుబడి సాయం, పంటల బీమా, అన్నదాన సుఖీభవ, యాంత్రీకరణ పరికరాలు, పంటరుణాలు, వడ్డీ రాయితీ మొదలగు ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ప్రతీ రైతు తన ఆధార్‌కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబరు, పట్టాదారు పాసు పుస్తకం నకలు తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలన్నారు. రాజోలు ఇన్‌చార్జి ఏడీఏ రామ్మోహనరావు, స్థానిక వ్యవసాయాధికారి పీవీ నరసింహారావు, రైతులు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సాక్షి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైకాపా నాయకులు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సాక్షి విలేకరి మట్టపర్తి శ్రీను ఆరోగ్య పరిస్థితిని వైకాపా నాయకులు గురువారం ఆయన నివాస గృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. పి.గన్నవరం నియోజక వర్గం కొ-ఆర్డనేటర్ గన్నవరపు శ్రీను వాసరావు సాక్షి శ్రీను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మందపాటి కిరణ్‌కుమార్ ఎం.పి.పి దోమ్మేటి వెంకటేశ్వరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, అయినవెల్లి మండల అధ్యక్షులు కుడిపూడి విద్యాసాగర్, అంబాజీపేట మండల అధ్యక్షులు విత్తనాల శేఖర్, జిల్ల సోషల్ మీడియా అధ్యక్షులు దోమ్మేటి సత్యమోహన్, సీనియర్ నాయకులు కొర్లపాటి కోటబాబు, ఉందుర్తి నాగబాబు, సుదబత్తుల రాము, మాచవరం గ్రామ అధ్యక్షులు అప్పన శ్రీను, గంగలకుర్రు అగ్రహారం గ్రామ అధ్యక్షులు రాయుడు షణ్ముక్, మట్టపర్తి మట్టపర్తి హరి, మామిడిశెట్టి బుల్లి, వాసంశెట్టి వెంకన్న, ఇళ్ల గోపి, మట్టపర్తి నాగరాజు, కుడిపూడి ప్రభాకర్, రెడ్డి ఏడుకొండలు, కాండ్రేగుల దుర్గ, తదితర నాయకులు ఉన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్స్ పూర్తి చేసిన డ్రైవర్ కూతురు






**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం డిపో లో సాధారణ ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేయు చున్న దంగేటి శ్రీనివాసరావు ఈ-602320 కుమార్తె దంగేటి శ్రావ్య 15వ ఏజిఎస్ గ్రహంబల్ అవార్డుకు స్థానం పొంది నేషనల్ టాలెంట్ స్కాలర్షిప్ ఎంపికైనది. ఈ అవార్డును భారత ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిర్వహించుచున్న ప్రతిష్టాత్మమైన ఏజిఎస్బి గ్రహంబెల్ అవార్డు 20 ఫిబ్రవరి 2025న అశోక హొటల్ న్యూఢిల్లీలో జరుగుతున్న సమావేశంలో శ్రావ్య అవార్డు అందుకోవడం జరిగింది. అయితే ఈ సందర్భంగా శ్రావ్యను ఎంతో కష్టపడి చదివించిన తల్లితండ్రులును అలానే శ్రావ్య యొక్క పట్టుదలను చూసి ఆర్టీసి డిపో మేనేజర్ మరియు ఆఫీస్ సిబ్బంది గ్యారేజ్ సెక్యూరిటీ ట్రాఫిక్ విభాగము డ్రైవర్ కండక్టర్ సోదర సోదరీమణులు అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ డేటా ఇంజనీరింగ్ విభాగంలో పూర్తి చేసిన సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రుల ఆనందాలకు అదులేవు.



### పెన్షనర్ల భవనంలో
## తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల ప్రచారం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలికి కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ గురువారం స్థానిక అర్బన్ ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పెన్షనర్ల కార్యాలయంలో ఎన్నికల ప్రచారం చేసి మద్దతు కోరి .కరపత్రాలు పంపిణీ చేశారు. పెన్షనర్లకు ఈహెచ్ఎస్ పునరుద్ధరణ, ఇతర సమస్యల పరిష్కారం తదితర అంశాలపై హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సరోజిని, పద్మనాభం, శాస్త్రి, సుమారు 150మంది పెన్షనర్లు పాల్గొన్నారు.



# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన భారతీయ జనతా పార్టీలో తొలి ముఖ్యమంత్రి అయిన రేఖ గుప్తాకు కాకినాడ జిల్లా సీనియర్ బిజెపి నాయకులు కొండేటి గంగాధర్ శుభాకాంక్షలు తెలిపారు. 26 ఏళ్ల తర్వాత దేశ రాజధాని లో బిజెపి పార్టీ అధికారం చేపట్టిందని, తొలిసారిగా శాసనసభకు ఎన్నికైన రేఖగుప్తాకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని చెప్పారు. ఆమెకు భగవంతుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, మంచి పరిపాలన జనాలకు అందించాలని, కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వానికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. గాలి దేవర శేఖర్, ఏడిద కృష్ణ,నక్క రాణి, షేక్ వల్లి నూకరాజు, బిజెపి సభ్యులు పాల్గొన్నారు.



### దొంగల నుండి రక్షణ..అవగాహన
## సదస్సులో పాల్గొన్న రక్షక భటులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామం అవంతినగర్‌లో అవంతి నగర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏర్పాటుచేసిన సభలో తిమ్మాపురం ఎస్ఐ రవీంద్రబాబు ఆధ్వర్యంలో దొంగతనాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, కాకినాడ రూరల్ చైతన్యకృష్ణ, జనసేన తిమ్మాపురం అధ్యక్షులు మాదారపు తాతాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడంలో డయల్ 1 1 2 మరియు100 కాల్ చేస్తే పదినిమిషాలలో పోలీసులు మీ ముందు ఉంటారని అన్నారు. అదేవిధంగా అవంతి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. డిపార్ట్మెంట్ తరఫున కూడా సిసి కెమెరాలును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇరుగుపొరుగు వారు అందరూ కలిసి మంచి స్నేహభావం కలిగి ఉండాలని, వ్యసనాలకు బానిస అయినా యువత ఎక్కువగా దొంగతనాలకు పాల్పడుతున్నారని, పిల్లల విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, వాళ్ల దగ్గర ఏదైనా కొత్త వస్తువు కనపడిన వెంటనే నిలదీసి అడగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవంతి నగర్ అసోసి యేషన్ సభ్యులు మాట్లాడుతూ మా కాలనీవాసులు అందరి తరపున ఎస్సై రవీంద్ర బాబు గారికి ప్రత్యేకధన్యవాదములు అని, ఏదైనా సమస్య వచ్చిన వెంటనే మా వద్దకు త్వరగా వచ్చి సమస్యను పరిష్కరిస్తారని చెప్పారు. కాలనీ సమస్యలపై స్థానికులు మాట్లాడారు.

# ట్రాఫిక్ రూల్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఆదేశాల మేరకు, కాకినాడ డీఎస్పీ ఏ ఎస్ పి దేవరాజ్ మనిష్ పాటిల్ వారి పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 సీఐ, ఎన్.రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ కిశోర్‌కుమార్, ఏఎస్ఐ రామ్ మోహన్ రావు, కాకినాడ రామకృష్ణారావు పేటలో ఉన్న రాజీవ్ గాంధీ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రాఫిక్ రూరల్స్‌పై అవగాహనలో భాగంగా మైనర్‌లు మోటార్ సైకిల్స్ డ్రైవ్ చేయుట వలన జరుగు ప్రమాదములు మరియు పరిణామములు గురించి, మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని. వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్కరు మరియు వారి కుటంబ సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ఆటోలలో ప్రయాణించరాదని, ఆటోలలో వెనుకవైపు, మరియు ఆటోడ్రైవర్‌కి ఇరువైపులా కూర్చోరాదని రోడ్లు దాటేటప్పుడు జీబ్రా లైన్స్ చూసుకొని, ఇరువైపులా వచ్చు వాహనాలు గమనిస్తూ రోడ్లు దాటవలెనని, బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదని తెలియజేశారు. సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ బీచ్‌ను సందర్శించిన
## కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ బీచ్ అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో భాగంగా.. సాగర తీరాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు గాను చేపడుతున్న పనులను గురువారం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. బీచ్ పరిసరాల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను కమిషనర్ భావన పరిశీలించారు. బీచ్‌ను పర్యాటకుల కోసం ఎలా ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి, పరిశుభ్రత ఇలా పలు విషయాలపై సూచనలు చేశారు. కాకినాడ బీచ్ రూరల్ పరిధిలో ఉన్నందున పంచాయతీ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఎస్.ఈ కామేశ్వరరావు, ఎంఈ మత్స్యరాజు, డీఈలు, ఏఈలు, కౌడా అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కూటమి అభ్యర్థి పేరాబత్తుల
## రాజశేఖరంను గెలిపించండి

**- ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు**



**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పటవలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్ ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పటవలలోని పైడా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కూటమి అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రహస్య ప్రాంతంలో కోడి పందేలు

**తూ.గో.జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి వెళ్లిపోయి నెల రోజులు గడుస్తున్నా పందెం రాయుళ్లు మాత్రం తగ్గడం లేదు. పోలీసుల కళ్లుగప్పి నిత్యం కోడి పందేలు ఆడుతూనే ఉన్నారు. రహస్య ప్రాంతాల్లో పేకాట, కోడి పందెం వంటి జూదాలు ఆడుతూ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. జూదం వ్యసనంతో ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలను రోడ్డుమీదకు తీసుకురావొద్దని పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరించినా "తగ్గేదే లే" అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నా వారిలో మాత్రం భయం కలగడం లేదు. అలాంటి వారిపై ఖాకీలు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా అలాంటి ఘటన ఒకటి తూ.గో.జిల్లాలో చోటు చేసుకుంది. నల్లజర్ల మండలం ముసుళ్ళ గుంటలో స్థావరం ఏర్పాటు చేసుకున్న జూదగాళ్లు నిత్యం కోడి పందేలు ఆడుతున్నారు. కుటుంబసభ్యులు వెళ్లి పిలుస్తున్నా ఇంటికి వెళ్లడం లేదు. అయితే వారి తీరుపై ఆగ్రహించిన కొంతమంది స్థానికులు సమాచారాన్ని నల్లజర్ల పోలీసులకు అందించారు.

### గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో
## చోటు సాధించిన కాకినాడ ఎన్.సిసి విద్యార్థులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రిపబ్లిక్ డే ఉత్సవాలు నెల రోజులపాటు ఢిల్లీలో కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో జరిగాయని, ముగింపు ఉత్సవాల్లో భాగంగా గత నెల జనవరి 27న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు ఎన్‌సీసీ ర్యాలీని నిర్వహించి దాదాపు 900 మందితో నృత్యం ప్రదర్శించి 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్' సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని, కాకినాడ నుంచి హాజరైన తొమ్మిది మంది విద్యార్థులకు 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్' తోపాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, రికార్డ్ ఆఫ్ ఇండియా సాధించడం ఎంతో అభినందనీయమని కాకినాడ ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ మీడియాకు తెలిపారు. గురువారం కాకినాడ ఎన్సిసి ప్రధాన కార్యాలయంలో ఇటీవల గిన్నిస్ ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా 3ఆంధ్ర ఏ.ఎన్.ఓ కెప్టెన్ డాక్టర్ ప్రమీల రాణి మాట్లడుతూ 12 డైరెక్టరేట్ల నుంచి 900 మంది నృత్యం చేయగా రెండు నిమిషాల్లో ప్రపంచ రికార్డులు సాధించారని తెలిపారు. అందులోఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ డైరెక్టరేట్ల నుంచి మొత్తం పది మంది వెళ్ళగా తొమ్మిది మంది ఆంధ్రనుంచి 9మంది (14ఎ నుంచి నలుగురు, 17ఎ నుంచి ముగ్గురు, 3ఎ నుంచి ఇద్దరు) 2బి నుంచి ఒకరు వెళ్ళారు.ఎస్.యు.ఓ 17ఎ శ్రీచరిత, 3ఎ ఎల్.సి.పి.ఎల్ సురజాక్షి మాట్లాడుతూ తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం, ఎన్.సి.సి అధికారులు ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రధానమంత్రి ముందు నృత్యం ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు సంపాదించడం సమాజంలోనూ బంధుమిత్రులలో ఎంతో గౌరవం పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ 4ఆంధ్ర గర్ల్స్ బెటాలియల్ ఆఫీసర్ కల్నల్ బలివేంద్ర సింగ్,17ఆంధ్ర లెఫ్టినెంట్ కల్నల్ జిసి పాండే ,వివిధ ఎన్సిసి యూనిట్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రులారా అభివృద్ధికి ఓటెయ్యండి

**- కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించండి**
**- కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ పెలోషిప్ జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే కొండబాబు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టబద్రుల్లారా అభివృద్ధిని చూసి ఓటు వేసి, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాంబమూర్తి నగర్ నందు నిర్వహించిన కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ గారు పాల్గొని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులను ఘనవిజయం సాధించే విధంగా పట్టబద్రులు కృషి చేశారని, అదే స్ఫూర్తితో ఈ నెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, పట్టభద్రుల తరపున సమస్యల పరిష్కారానికి పేరాబత్తుల రాజశేఖర్ ను శాసన మండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జోసఫ్ బెన్నీ, ప్రతాప్ సిన్హా, శామ్యూల్ సాగర్, విక్టర్ శామ్యూల్, సురేంద్ర కుమార్, ఇసాక్ రాజ్, విజయ్ కుమార్, జాన్ కిస్టోఫర్, సీరం ఇస్సాక్, స్టీఫెన్, కొల్లాబత్తుల అప్పారావు, ఫెలోషిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు బజార్‌లలో కూరగాయలతో పాటు
### నిత్యావసర వస్తువులు అమ్మే విషయం పరిశీలించాలి

**- నూనెలు, పప్పులు, నెయ్యి కల్తీ జోరు గా ఉన్నాయి**



**కొత్తపేట / అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం ప్రైస్ కంట్రోల్ మీటింగ్ (ధరల స్థిరీకరణ) మీటింగ్ జరిగింది, సమావేశానికి హాజరైన జాయింట్ కలెక్టర్ నిషాంతి, డి యస్ వో ఉదయ భాస్కర్, మార్కెటింగ్ ఎడియమ్ విశాలాక్షి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు ధరల స్థిరీకరణ పై దృష్టి పెట్టాలని కోరారు, కోకో ఫెడ్ చైర్ పర్సన్ అరిగెల బలరామ మూర్తి, కార్య దర్శి ఆదిత్య కిరణ్ మాట్లాడుతూ రైతు బజార్ ల లో కూరగాయల తో పాటు నిత్యావసర వస్తువులు అమ్మే విషయం పరిశీలించాలని, బజార్ ల లో కూరగాయల తో పాటు నిత్యావసర వస్తువులు అమ్మే విషయం బజార్ ల లో కూరగాయల తో పాటువిషయం పరిశీలించాలని, నూనెలు, పప్పులు, నెయ్యి కల్తీ జోరు గా ఉన్నాయని తెలిపారు, ఇంకా ఈ కార్యక్రమంలో కోకో ఫెడ్ ప్రతినిధులు బి వి వి సత్యనారాయణ, అమర్, లీగల్ మెట్రలజీ అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తిపూడి జాతీయ రహదారి వంతెనపై రాంగ్ పార్కింగ్ వాహనాలు నిలపకుండా ఉండేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. రేడియం స్టిక్కరల టైర్లను ఉంచారు. జాతీయ రహదారిపై మండపం కూడలిలో రేడియం స్టిక్కర్ల టైర్లు, స్టాపర్ బోర్డులను రోడ్డుపై ఉంచి వాహనాల వేగాన్ని నియంత్రించే విధంగా అన్నవరం పోలీసులు చర్యలు తీసుకున్నారు.



# గుమ్ములూరులో విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపండి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గుమ్ములూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 23 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు సునీత తెలిపారు. గురువారం జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గుమ్ములూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశావర్కర్లు బుజ్జమ్మ, సుగుణ, లక్ష్మి పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరూ పొందాలి

## - సామాజిక న్యాయ దినోత్సవం లో అంబేద్కర్ కు ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కంబాలచెరువు వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిముక్కల అనంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ సామాజిక న్యాయం చేకూరినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరూ పొందేందుకు కృషి చేస్తామన్నారు.



# నరసన్న కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిద్దాం- కృష్ణ నాయక్

## -మార్చి 10వ తేదీ నుండి నరసన్న కళ్యాణ మహోత్సవాలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్ అన్నారు. గురువారం నరసన్న కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ దేవాదాయ, పంచాయతీరాజ్, పోలీస్, విద్యుత్, వైద్య, ఏపీఎస్ ఆర్టిసి, రోడ్లు భవనాలశాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమన్వయ కమిటీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా చేపట్టవలసిన చర్యలపై కార్యచరణ రూపొందించి, కంట్రోల్ రూమ్ లో అన్ని వివరాలు పొందపరచాలన్నారు. రథోత్సవంలో ఎటువంటి అపసృతులు జరగకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు త్రాగునీరు, టాయిలెట్స్ రూపకల్పన, సానిటేషన్, భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించేటప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. నరసన్న కళ్యాణం చేయించుకునే భక్తులు వెయ్యినూటపదహార్లు చెల్లించి, టిక్కెట్టు తీసుకోవాలన్నారు. నరసన్న భక్తులకు శాశ్వత టాయిలెట్లకు నిధులు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్, డీఎస్పీ వై శ్రీకాంత్, డిఎల్పిఓ ఎం నాగ లత, రాంజీ, ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, తాసిల్దార్ సుస్వాగతం, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, పెద్దింటి చంటిబాబు, గిరిధర్, వివిధ శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తుల సమక్షంలో జనసేనలో చేరిన

# వై.సి.పి.మాజీ ఎంపిటిసి గెద్దాడ త్రి మూర్తులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన వై.సి.పి. కీలక నేత మాజీ ఎం.పి.టి.సి గెద్దాడ త్రిమూర్తులు జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రాజ మహేంద్రవరం పార్టీ కార్యాలయంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే బత్తుల గెద్దాడ త్రిమూర్తులును కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ జనసేన పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరినీ సమాన స్థాయికి తీసుకురావడానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. జనసేన సిద్ధాంతాలు నమ్మి ఏ పార్టీ నుండి వచ్చినా గ్రామాల అభివృద్ధి కోసం అందరం కలిసి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు న్యాయ అవగాహన కలిగి ఉండాలి

## - మండల న్యాయ సేవాధికార సంస్థ





**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** చదువుతో పాటు న్యాయ అవగాహన కలిగి ఉండాలి అని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పేర్కొన్నారు. నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, మంటూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇందుకూరు-1 ఆర్అండ్ఆర్ కాలనీ ఎంపీపీ పాఠశాల ఏనుగుల గూడెం,మంటూరు జిపిఎ స్ పాఠశాల అగ్రహారం నందు ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై బాలల హక్కులపై అవగాహన కల్పించామన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్లు దృష్టికి ఈ క్రింది సమస్యలు తీసుకొచ్చారు. అగ్రహారం గ్రామానికి జిపిఎస్ స్కూల్ బిల్డింగు నిర్మించాలని, మంటూరు గ్రామానికి ఎంపీపీ స్కూల్ బిల్డింగు నిర్మించాలని, ఏనుగుల గూడెం గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని మూడు డైమండ్స్ పై విజ్ఞప్తి చేశారు.

పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర మాట్లాడుతూ 2009 విద్యార్కు చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలనే నిబంధన ఉందన్నారు.

అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా సర్వం కోల్పోయిన వారందరికీ 2013 భూ సేకరణ కొత్త చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలన్నారు. కావున సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి అగ్రహారం గ్రామంలో జిపిఎస్ పాఠశాల బిల్డింగు నిర్మించాలని, మంటూరు గ్రామంలో ఎంపీపీ పాఠశాల బిల్డింగు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యలగాడ నాగేశ్వరరావు, ప్రధా నోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెూమియోపతి నేషనల్ అవార్డు గ్రహీత

# డాక్టర్ సుబ్బారావు కు ఘన సత్కారం



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) జాతీయ కోశాధికారి డాక్టర్ సుబ్బారావు కు హెూమియోపతి నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా కాకినాడ అయన స్వగృహంలో మర్యాద పూర్వకం గా కలిసిన తూర్పు గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి నాయకులు కొత్తపల్లి రఘు,రాజానగరం మండలం టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ కొమ్ము సత్తిబాబు శాలువా కప్పి పులా దండలు వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా రఘు మాట్లాడుతూ ఉన్నతమైన అవార్డు పొందడం డాక్టర్ సుబ్బారావు చేసిన మంచి కృషి..మరింత ఉన్నతమైన స్థాయికి అయన అధిరోహించాలని అని,మంచి ఆరోగ్యం ఆయనకు భగవంతుడు ప్రసాదించాలి అని, ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో కే ఎస్ లక్ష్మణ్ రావు గెలుపు

# ప్రజాస్వామ్యానికి మలుపుగా భావించాలి

## - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాస్ పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నీతి నిజాయితీ లకు నిలువెత్తు రూపం కే ఎస్ లక్ష్మణ్ రావు ను పట్ట భద్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకు గెలిపించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవ స్తాపక అధ్యక్షులు మేడా శ్రీని వాస్ కోరారు.. ధన బలాన్ని కాకుండా ప్రజా సేవనే నమ్ము కుని రాజకీయాల్లో మూడు పర్యాయాలు మండలి సభ్యునిగా ఎన్నికై ప్రజాభిమానాన్ని చూరగొన్న లక్ష్మణ్ రావు గెలుపు నేడు అనివార్యం..కోట్లు ఖర్చు పెట్టి పట్టభద్రుల దృష్టిని ఏమార్చాలని కుయుక్తులుతో కుట్రలు చేస్తున్న కార్పొరేట్ రాజకీయ పార్టి అభ్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించి పట్టభద్రుల సత్తాను తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని , ఈ సమయంలో లక్ష్మణ్ రావు లాంటి నేత అవసరం సమాజానికి వుందని ,ఆంధ్రప్రదేశ్ పై నిరంతరం విషం కక్కుతున్న మోడీ సర్కార్ తో కులుకుతున్న ప్రత్యర్థి పార్టి అభ్యర్థిని పట్ట బద్రులు ఓడించి ఆంధ్రుల ప్రతిష్టకు ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు. విభజన సమయంలోను , ప్రత్యేక హెూదా, విభజన హామీల సందర్భంలోను, మోడీ సర్కార్ ఆంధ్రప్రదేశ్ కు దగా చేస్తున్న అనేక విషయాలపై కే ఎస్ లక్ష్మణ్ రావు ఉద్యమ పార్టిలు తోను , ఉద్యమ సంస్థలతో కలసి మన రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడిన ప్రజా నేత మన లక్ష్మణ్ రావు అని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కే ఎస్ లక్ష్మణ్ రావు కు మొదటి ప్రధాన్యత ఓటును వేసి మండలి సభకు పంపటం ప్రతి పట్ట బద్రుడు గురుతర బాధ్యతగా బావించి ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన అభ్యర్దించారు. ఈ మేరకు లక్ష్మణ్ రావు గెలుపుకు న్యాయవాదులు, మేధావులు,అర్పిసి శ్రేణులు ,పట్ట బద్రులు, వైద్యులు,విశ్రాంత ఉద్యోగులు ,సామాజిక వేత్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఓటర్లను ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

## సీతానగరం మండలంలో పలు శుభ కార్యక్రమాల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం చిన్న కొండెపూడి జి వి కె ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగిన కాం ద్రు వారి వివాహ వేడుకలోను రఘుదేవపురం గ్రామంలో దాసరి వారి ఇంట జరిగిన వివాహ వేడుక లోను రాజానగరం రాజానగరం నియో జకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని పెండ్లి కుమా రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, పాల్గొన్నారు.

# రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు త్వరలో ఎన్నికలు

## - సర్వసభ్య సమావేశంలో తీర్మానం





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ప్రెస్ క్లబ్ లో గురువారం అధ్యక్షులు కుడిపూడి పార్థసారథి అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి అడహక్ కమిటీని ఏర్పాటు చేయడానికి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రెస్ క్లబ్ నూతన సభ్యత్వాల సేకరణ శుక్రవారం నుంచి చేపట్టాలని నిర్ణయించారు. ప్రెస్ క్లబ్ బైలాలో పేర్కొన్న విధంగా క్లబ్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వారిని సభ్యులుగా చేర్చుకోకూడదని సమావేశం తీర్మానించింది. సభ్యుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అడహాక్ కమిటీ పరిశీలన అనంతరం జాబితాను ప్రకటించేలా కార్యాచరణ రూపొందించారు. ప్రస్తుత పాలకవర్గం సమర్థవంతంగా సేవలు అందించిందని సమావేశం అభినందిస్తూ తీర్మానించింది. సభ్యత్వాలు పరిశీలన , ప్రకటన అనంతరం ఎన్నికల తేదీ ప్రకటించాలని తీర్మానించారు. అర్హత కలిగిన వారికే సభ్యత్వం ఇచ్చేలా మార్గదర్శకాలను పాటించాలని సమావేశంలో పలువురు సభ్యులు సూచించారు. ముందుగా ప్రెస్ క్లబ్ జమా ఖర్చులను పార్థసారథి వివరించారు. మార్చి 20 లోగా ఎన్నికలు పూర్తి చేసే విధంగా సభ్యత్వాల నమోదు ,పరిశీలన ఎన్నికల తేదీలు నిర్ణయించాలని ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎం శ్రీరామమూర్తి సూచించారు. ఇందుకు సభ్యులందరూ ఆమోదించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ పై కోర్టులో కేసు గెలిచిన తీరును , కేసు పూర్వాపరాలను, కోర్టు తీర్పు అంశాలు సారథి వివరించారు. హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులలో తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సేవల సద్వినియోగం చేసుకోండి

## -జోనల్ మేనేజర్ శాలిని



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలం పశ్చిమ గోనగూడెం లో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా శాఖను నూతనంగా ఆధునికరించామని, బ్యాంకు సేవలను ఖాతాదారుల సద్వినియోగంచేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ షాలిని అన్నారు. గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ శాలిని,రాజమండ్రి రీజినల్ మేనేజర్ విశ్వేశ్వరావు చేతుల మీదుగా ఆధునికరించిన బ్యాంకును పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ షాలిని మాట్లాడుతూ కోరుకొండ మండలంలోని పశ్చిమ గోనగూడెంశాఖ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1992 నుండి కోరుకొండ, గోకవరం తదితర మండలాల్లోని పలు గ్రామా లలో రైతులకు, ఖాతాదారులకు సేవలందిస్తుందని, బ్యాంక్ ఆధునికరంతో ప్రజలకు మరిన్ని సేవలు మెరుగుపరచడం లో భాగంగా నేటి నుండి ఏటీఎం సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషదాయకమన్నారు. ఖాతాదారులకు వస్తు, విద్య, వాహన, వ్యవసాయ, బంగారం, పరిశ్ర మలకు, రుణ సదుపాయంతో పాటు ఫిక్స్ డిపాజిట్స్, సుకన్య సమృద్ధి యోజన,సీనియర్ సిటిజెన్సీ సేవింగ్,ఖాతాలకు సంబంధిత సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ విశ్వేశ్వరావు మాట్లాడుతూ ఖాతాదారులకు తక్కువ సమయంలో అధికసేవలు అందించడం కోసం శాఖ ప్రాంగణము ఆధునీ కరించడం జరిగిందన్నారు. ఖాతాదారులు లావా దేవీలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్, బ్యాంకు సిబ్బంది, మ ద్వాక్రా యాని మినేటర్స్, ఏరియా బిజినెస్ మేనేజర్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకై

- కాశి నవీన్ కుమార్ ఎన్నికల ప్రచారం
- యూనివర్సిటీలను ప్రక్షాళన చేసిన ఘనత కూటమిదే





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా గురువారం ఉదయం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకై ఆర్ట్స్ కాలేజీ, సెయింట్ పాల్స్, అల్లు రామలింగయ్య హెూమియోపతి కాలేజి, మాతృశ్రీ ,మెగా జూనియర్ కాలేజి, రాజమహేంద్రి ఉమెన్స్ కాలేజీలలోని లెక్చరర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థించారు. జగన్ పరిపాలనలో యూనివ ర్సిటీలలో వైసిపి భజన బృందాలను, బంధు వర్గాన్ని నియమించి విద్యా, విలువలకు నీళ్లు వదిలారని మండిపడ్డారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో అన్ని యూనివర్సిటీలకు ఉన్నత విద్యార్హతలే ప్రామాణికంగా వీసీలను నియమించినందుకు పట్టభద్రులందరూ హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఇటువంటి మంచి పనులు మరిన్ని జరగాలంటే కూటమి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల రవికిరణ్, చాపల చిన రాజు, మదీనా సాహెబ్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

## వైఎస్ జగన్ కు ఎందుకు కావలిసిన భద్రత కల్పించలేక పోతుంది మాజీమంత్రి, జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం స్థానిక గణేష్ చౌక్ ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. చెల్లుబోయిన మాటా్లడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వంతో రైతులు, రైతు కూలీలు మోసగించబడు తున్నారు.గుంటూరు మిర్చి రైతుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు.వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డు కు వెళ్ళడంతో ప్రభుత్వానికి కంగారు పుట్టింది, ప్రభుత్వం నిద్రావస్థలో ఉంటే ప్రతిపక్షం సమస్యను ప్రజలకు చూపించాలి...వైయస్ జగన్ ఇదే పని చేశారు.దీనిపై నిత్యం చేసే అబద్ధపు ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించింది, మిర్చి రైతుకు సరైన ధర లభించలేదని.. ఒప్పుకుంటూ గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది, మాజీ ముఖ్యమంత్రికి అవసరమైన భద్రతను ప్రభుత్వం ఎందుకు కల్పించలేకపోయింది.. ప్రభుత్వం ఇప్పటి వరకు గిట్టుబాటు ధర నిర్ణయించలేదు అని మంత్రులు చెప్పడం విడ్డూరం..రైతు నష్టపోతున్నా గిట్టుబాటు ధర ప్రకటించక పోవడం దారుణం...క్వింటాల్ తర్వాత 11వేల 600 చొప్పున కొనుగోలు చేయాలని ఉద్యానవన శాఖ రిపోర్ట్ ఇచ్చింది...మార్కెట్ ఇంటర్వెన్షన్ లేకుండా రిపోర్టును పక్కన పడేశారు. తీవ్రమైన అసత్య ప్రచారానికి ఒడిగడుతున్నారు.ఓ చిన్నారి వైయస్ జగన్ తో సెల్ఫీ తీయించుకోవటానికి ప్రయత్నిస్తే ఐ టి డి పి దారుణంగా టోల్ చేసింది.. విమర్శలు ద్వారా, ప్రతిపక్షాల నోరు నొక్కడం ద్వారా పాలన కొనసాగించాలనుకోవడం కరెక్ట్ కాదు..ప్రతిపక్ష నేత సమస్యలను పరిశీలించడానికి వెళ్ళినా కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం దారుణం,కేవలం వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటన వల్లే చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు.వై.యస్ జగన్ చేసిన పర్యటన వల్ల ప్రభుత్వానికి వణుకు పుట్టింది. ప్రభుత్వ బాధ్యతలను విస్మరించి పాలన సాగిస్తున్న ప్రభుత్వం విఫలమైందనటానికి ఇదో ఉదాహరణ, అధికారపక్షం ఎక్కడ సమస్యలు పరిష్కరించక పోయినా, ప్రతిపక్షం మేలు కొలుపుతూనే ఉంటుంది. స్వల్ప కాలంలోనే ప్రజలు ప్రభుత్వ తీరును అర్థం చేసుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారు క్షమించరు అనిఅన్నారు.

# పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపు కోసం సి పి ఎమ్ పార్టీ ముమ్మర ప్రచారం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని మండల సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉభయ గోదావరి పట్టా భద్రుల ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పట్టభద్రులను కలిసి సమస్యలపై పోరాటం చేసి పరిస్కారం చేసే రాఘవులను గెలిపించాలని అన్నారు.ప్రభుత్వం నుండి ప్రవేశ పెట్టిన అభ్యర్థులు మళ్ళీ ప్రభుత్వం లో కలుస్తారని కాని పిడిఎఫ్ ఎమ్మెల్సీ లు మాత్రం నిరుద్యోగులు పక్షాన ఉంటారని గుర్తు చేసారు.అందుకే అవినీతి మచ్చ లేని పిడిఎఫ్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ,పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో

# పట్టభద్రుల సమాచార పత్రాలు పంపిణీ



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో,కూనవరం పంచాయతీ కేంద్రంలో ఈనెల 27వ తేదీన జరిగే ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పట్టభద్రులకు పట్టభద్రుల సమాచార పత్రాలు పంపిణీ జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో కూనవరం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ పిట్టా వెంకన్న, కూనవరం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు


విశ్వం వాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

GENERAL NEWS

శుక్రవారం 21/ఫిబ్రవరి/2025

www.viswamvoice.com




# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై మండల టిడిపి శ్రేణుల ముమ్మర ప్రచారం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు ను గుర్తించి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి పట్టభద్రులకు వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఐదేళ్ల పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు వ్యాపారులు, రైతులు, మహిళలు తీవ్రంగా నష్టపోయారని కాలేజీలు యూనివర్సిటీలు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాసంస్థలు దెబ్బతిన్నాయని గత ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ జరుపుతామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పడం జరిగిందని గత ప్రభుత్వాల తప్పిదాలతో అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కూటమి బలపరిచే అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గ అబ్జర్వర్ దాడి రత్నాకర్ కోరడమైనది. ఎటపాక, మండలంలోని తోటపల్లి పోచవరం కూనవరం మండలంలోని జగ్గవరంలో పలు ఎమ్మెల్సీ అభ్యర్థుల గ్రామాలలో ప్రచారం నిర్వహించి పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ , నియోజకవర్గ నాయకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్, ఎన్నికల ఏజెంట్ బాచినేని శ్రీకాంత్, సీనియర్ నాయకులు దొంతు మంగేశ్వరరావు, మువ్వ శ్రీనివాసరావు, వల్లభనేనిచ్చేందు, నల్లజర్ల శ్రీనివాసరావు, నల్లజాల మధు, రాయి మాధవరావు, పండ రమాదేవి,పాయం దేవి ఎంపీటీసీ, కూనవరం మండల అధ్యక్షులు వరపాటి ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు. రసూలు, ఉమామహేశ్వరరావు, గడ్డిపాటి ప్రసాదు, గడేసుల రంజిత్, ప్రేమ్చంద్, సోడే మధు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి షరీఫ్, చింతూరు నాయకులు పి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### జి.వి సుందర్ మంచి మేనిఫెస్టో తో

# యువత భవిష్యత్తు భరోసా

- శాసనమండలిలో మీ సమస్యలపై పోరాటానికి సిద్ధం చేద్దాం
- పట్టుదల,సేవాగుణం కలిగిన వ్యక్తి సుందర్ కు మద్దతు
- జి వి సుందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి..
- అఖిలభారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవిప్రసాద్




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి గోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.వి.సుందర్ ను గెలిపించాలని అఖిలభారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవిప్రసాద్ కోరారు. ది.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరగనున్న ఎన్నికల్లో సందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యువకుడు, జి వి సుందర్ ఒక మంచి ఉపయోగకరమైన మేనిఫెస్టో తో మీ ముందుకు వచ్చారని, ఈ ఎన్నికల్లో ఆయన గెలుపు చాలా అవసరమని అన్నారు. చదువుకునే యువతకు మంచి భవిషత్తు కోసం మాల,మాదిగ సంఘాలు జి వి సుందర్ కు అత్యధికంగా ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. పట్టుదల,సేవాగుణం కలిగిన వ్యక్తి సుందర్ కు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. యువతకు నిరుద్యోగులకు జాబ్ మేళా ఏర్పాటు, వారికి జీవనోపాధి కల్పనకు సుందర్ కృషి చేస్తారని దేవీ ప్రసాద్ చెప్పారు.ఈ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం నూతన డీఎస్సీ విధానాన్ని ఆపడం సరికాదని,డిఎస్సి కోసం ఎస్సి లు ఒకరే ఉండరు కదా అన్ని కులాలు ఉంటాయి.
డీఎస్సీ అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని మండి పడ్డారు. జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం రామారావు, అభ్యర్థి జి.వి.సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదాలకు విజ్ఞప్తి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:ది 21-02-2025 అనగా,నేటి ఉదయం: 07.00 నుండి మధ్యాహ్నం 13: 00. వరకు 11కేవీ సీతానగరం హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమత్తులు నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడును. కావున తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం రఘుదేవపురం,రాపాక గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని తెలియ చేయుచున్నాము, విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యానికి గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించవలసినదిగా దాట్ల శ్రీధర్ వర్మ, ఎక్జిక్యూటివ్ ఇంజినీరు,ఆపరేషన్, APEPDCL, రాజమహేంద్రవరం రూరల్ వారు కోరుచున్నారు.

# మాపాటి లక్ష్మికి వంగలపూడి ఇండియన్ బ్యాంక్ రుణ అన్యాయం చేసింది

### సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలో వంగలపూడి గ్రామంలో ఉన్న పురుషోత్తపట్నం శాఖ ఇండియన్ బ్యాంక్ నందు ఖాతాదారునిగా ఉన్న మాపాటి వెంకట్రావు 2013 సంవత్సరంలో మరణిండంతో ఆయన భార్య అయిన మాపాటి లక్ష్మి ఫ్యామిలీ సర్టిఫికెట్,తన భర్త డెత్ సర్టిఫికేట్ తో గత 12 ఏళ్లుగా ఇండియన్ బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా తన భర్త నుంచి చివరి ఆదాయమైన మాపాటి లక్ష్మికి చెందాల్సిన 2,60,000 రూపాయలు బ్యాంకు మేనేజర్ సర్కార్ మరియు అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ తనకు చెందకుండా చేస్తున్నారని నిరుపేదరాలైన మాపాటి లక్ష్మి ఆవేదన చెందుతూ వంగలపూడి బ్యాంకు ఎదుట కన్నీటిపర్యాంతమైన ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మాపాటి లక్ష్మి విలేకరులకు తెలియజేస్తూ నా కొడుకు మాపాటి సుబ్రహ్మణ్యం కరెంటు షాక్ తో 2019లో చనిపోయాడని అప్పుడు నా కోడలు అయిన వీరలక్ష్మికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చాయని అప్పటినుంచి వేరే వ్యక్తితో జీవిస్తూ నా బాగుబోగులు చూడకపోవడంతో అప్పటినుంచి నా కుమార్తె మాపాటి శివగిరి నా బాగోగులు చూస్తుందని ఆమె తెలిపారు. గతంలో దేవీపట్నం మండలం గండిపోసమ్మ తల్లి గుడి ప్రాంతంలో నివసించే వారమని పోలవరం ప్యాకేజీ కింద నా భర్తకు నాకు ఆ డబ్బులు బ్యాంకు ఖాతా నందు జమ చేయడం జరిగిందని ఇప్పుడు నా భర్త ద్వారా నాకు సంక్రమించవలసిన ఆ డబ్బులను నాకు దక్కకుండా ఓ దళారి చేస్తున్నాడని ఆ దళారి మాయమాటలు నమ్మి నా భర్త ద్వారా నాకు రావాల్సిన డబ్బులు బ్యాంకు వారు నాకు రాకుండా చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. నా ఆరోగ్య పరిస్థితులను చక్కదిద్దుకునేందుకు నాకు డబ్బులు అవసరమని ఇండియన్ బ్యాంకు ఉన్నతాధికారులు, నాయకులు, జిల్లా అధికారులు న్యాయం చేసి ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతున్నానని మాపాటి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మాట్లాడుతూ వంగలపూడి ఇండియన్ బ్యాంక్ చుట్టూ ఏళ్ల తరబడి వృద్ధురాలైన మాపాటి లక్ష్మి తిరుగుతున్నా బ్యాంకు యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ఈ బ్రాంచ్ నందు ఎన్నో అవకతవకలు ఉన్నాయని ఉన్నతాధికారులు ఏనాడూ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని పలివెల ఆరోపించారు. భూస్వాములకు ఈ బ్యాంకు యాజమాన్యం ఇంటికి వెళ్లి మరీ డబ్బులు ఇస్తున్నారని పేదవారనేసరికి బ్రాంచ్ చుట్టూ సంవత్సరాల తరబడి తిప్పించుకుంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు. మేనేజర్ కు తెలుగు రాకపోవడం వలన ఖాతాదారుల యొక్క సమస్యలను నేరుగా మేనేజర్ కు తెలియజేసుకోవడానికి ఆస్కారం లేకుండా పోయిందని దాంతో ఖాతాదారుల సమస్యలు, పేదవారి సమస్యలు పరిష్కారానికి తావులేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తెలుగు మాట్లాడే బ్యాంకు మేనేజర్ ను విధుల్లో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గురువారం సాయంత్రానికి పేద వృద్ధురాల అయిన మాపాటి లక్ష్మికి బ్యాంకు ద్వారా న్యాయం జరగకపోతే బ్యాంకు ఎదుట సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులతో,కార్యకర్తలతో నిరసన దీక్ష తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నానని వీరబాబు అన్నారు. పోలవరం ప్యాకేజీ మాఫియాకి ఈ బ్యాంకు సిబ్బందితో సత్సంబంధాలు ఉన్నట్లుగా ప్రజలు తెలియజేస్తున్నారని అన్నారు. వంగలపూడి ఇండియన్ బ్యాంక్ యాజమాన్యం నూటికి ఐదు రూపాయల నుండి పది రూపాయలు కమిషన్లు తీసుకుంటున్నట్లుగా పలువురు తెలియజేసిన సందర్భాలు లేకపోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఇండియన్ బ్యాంకు ఉన్నతాధికారులు వృద్ధురాలైన మపాటి లక్ష్మికి న్యాయం చేయాలని పలివెల కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాపాటి లక్ష్మి కుటుంబీకులు, పలువురు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల గురించి జగన్ కు మాట్లాడే అర్హత ఉందా ?

### జగన్ పై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఫైర్

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**




ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచిన జగన్ కు అన్నదాతల గురించి మాట్లాడే అర్హత ఉందా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో జగన్ పై ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రైతుల ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేయడమా అన్నదాతలను ఆదుకోవడం అంటే అని జగన్ ను నిలదీశారు. పొలాలకు సరిహద్దు రాళ్లు, రైతుల పాస్ పుస్తకాలపై బొమ్మలు వేయించుకున్న మాత్రాన రైతులను ఆదుకోవడం అవుతుందా అని ఎద్దేవా చేశారు. మిర్చి రైతులకు గిట్టు బాటు ధర లేదని గగ్గోలు పెడుతున్న జగన్.. ఐదేళ్ల కాలంలో ఏనాడైనా రైతుల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. పట్టిసీమ ప్రాజెక్టును ఐదేళ్లలో నిర్వీర్యం చేసి పంట పొలాలకు నీళ్లు కూడా లేకుండా చేశారని వివరించారు. మిర్చి రైతులను మొదటి నుంచీ ఆదుకుంది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పోలవరంపై దృష్టి సారించి 70 శాతం పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని నిర్వీర్యం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. జగన్ పోలవరాన్ని పూర్తి చేసి ఉంటే లక్షల ఎకరాల్లో రైతులకు లబ్ధి చేకూరేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఎనిమిది నెలల కాలంలోనే మళ్లీ పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఇది రైతుల పట్ల చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి రైతుల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారిస్తే వారు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసిన జగన్ ను రాబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కు పరిమితం చేయబోతున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్నదాతలకు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ చెప్పారు.

# త్రాగునీటి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**



గుంటూరు నగరపాలక సంస్థ త్రాగునీటి రిజర్వాయర్లను నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలని, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా రెడ్డిపాలెం రిజర్వాయర్, వెహికిల్ షెడ్, సంజీవయ్య నగర్ రోడ్ విస్తరణ పనులు, నవభారత్ నగర్, జెకెసి నగర్ ల్లోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరా వ్యవస్థ అత్యంత కీలకమని, త్రాగునీటి శుద్ధి జరిగే హెడ్ వాటర్ వర్క్స్ లో ప్రత్యేకంగా ల్యాబ్ లో క్లోరిన్, నాణ్యత పరిశీలించిన అనంతరమే రిజర్వాయర్లకు సరఫరా జరుగుతుందన్నారు. స్థానికంగా ఉండే రిజర్వాయర్లను నిర్దేశిత గడువు మేరకు తప్పనిసరిగా శుభ్రం చేయించాలని, శుభ్రం చేసిన తేదీ, వివరాలను రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన బోర్డ్ పై కనిపించేలా వ్రాయాలన్నారు. అలాగే ప్రతి ఏఈ పరిధిలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్ లీకుల మరమత్తులను వెంటనే పూర్తి చేయాలని, ఎక్కడా త్రాగునీటి సరఫరా అందలేదనే ఫిర్యాదు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెహికల్ షెడ్ ని పరిశీలించి, ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో పారిశుధ్య పనులకు పంపే వాహనాలు తప్పనిసరిగా నిర్దేశిత సమయానికి వెళ్లాలన్నారు. ఈ-ఆటోలు, పుష్ కాట్స్, ఇతర వాహనాలు ఎప్పటికప్పుడు మర మత్తులు చేయించాలని ఏఈని ఆదేశించారు. సంజీవయ్య నగర్ గేటు నుండి రెడ్డిపాలెం రోడ్ వరకు చేపట్టిన విస్తరణ పనులను పరిశీలించి, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. త్వరలో శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున పనులు వేగంగా జరగాన్నారు. జెకెసి నగర్, నవభారత్ నగర్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలోనే నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లుల చెల్లింపు నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, కళ్యాణరావు, సతీష్ కుమార్, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారయణరెడ్డి, ఏఈలు, టిపిఎస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 22న దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

### తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాలవారే అర్హులు
### సదరం సర్టిఫికెట్ కలిగి ఉండాలి : నిర్వాహకుల వెల్లడి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఎసిఎ) డిఫరెంట్ ఏబెల్డ్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి సాన సతీష్ బాబు ఆదేశాల మేరకు ఏ.సి.ఏ. డిఫరెంట్లీ అబెల్డ్ క్రికెట్ కమిటీ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నూతన దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ సంఘం సహకారంతో రాజమండ్రి, పద్మావతి నగర్ లో ఎంజి షోరూం పక్కన ఉన్న గ్రీన్ ఫీల్డ్ అకాడమీ నెట్స్ లో ఫిబ్రవరి 22 వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమౌతుంది. ఈ సెలెక్షన్స్ లో ఫిజికల్ డిసబిలిటీ, బ్లైండ్ , వీల్ చైర్, డెఫ్ కేటగిరీ లకు సంబంధించిన తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాలకు చెందిన దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు అర్హులని కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, సభ్యులు సురవరపు రామన్ సుబ్బారావు, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆన్లైన్ లో నమోదు చేసుకున్న వారే కాకుండా నమోదు చేసుకోలేని దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులకు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ లు పిల్లి శ్యామ్ గంగరాజు , మండల సత్తిబాబు తెలిపారు.. సెలెక్షన్స్ కి హాజరు అయ్యే ప్రతీ ఒక్క దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సదరం సర్టిఫికెట్ కలిగి ఉండాలని,అది లేని వారు అనర్హులని, సెలక్షన్ కి హాజరయ్యే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు వైట్ డ్రెస్ కోడ్ తో ఎవరి కిట్ తో వారే హాజరువ్వాలని తెలిపారు. నమోదు చేసుకోవాలనుకునే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ లను 9299401222, 8121575772, 7780167625 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి ప్రభాకర్ , కాలెపు సత్యసాయి రామ్ సూచించారు.

సినీ వాయిస్ CINEMA



# ఆకట్టుకునే ప్రదర్శనలతో కంగనా శర్మకు గుర్తింపు

భారతదేశంలోని హర్యానాలో ఏప్రిల్ 3, 1989న జన్మించిన కంగనా శర్మ తన విభిన్న ప్రతిభ మరియు ఆకట్టుకునే ప్రదర్శనలతో వినోద పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మొదట గ్రేట్ గ్రాండ్ మస్తీలో తన బాలీవుడ్ అరంగేట్రంతో విస్తృతమైన గుర్తింపు పొందింది, అక్కడ ఆమె ప్రేమ్ యొక్క కోడలు పాత్రను పోషించింది. ఈ చిత్రంలో ఆమె చిరస్మరణీయమైన నటన యూజ్ద్ (2019), రామ్ రతన్ (2017), మరియు నచ్చతర్ గిల్ (2018) రూపొందించిన జాన్ లైన్ తక్ కోసం మ్యూజిక్ వీడియో వంటి చిత్రాలలో మరి న్ని పాత్రలకు మార్గం సుగమం చేసింది. కంగనా చిత్రాలలో తన పనితో పాటు టెలివిజన్‌లో కూడా తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించింది. ఆమె ప్రముఖ ధారావాహిక తు సూరజ్ మెయిన్ సాంజ్ పియాజీలో మీరా మిట్టల్‌గా కనిపించింది, వివిధ మాధ్యమాలలో తన నటనా నైపుణ్యాన్ని మరింతగా నిరూపించు కుంది. కంగనా మ్యూజిక్ వీడియో పరిశ్రమలో కూడా అలలు సృష్టించింది, హార్డీ సంధు ద్వారా యార్ర్ ని మిల్యా, పూజా సింగ్ ద్వారా పర్దే మే రెహ్నే దో, నచ్చతర్ గిల్ ద్వారా జాన్ లైన్ తక్, జానీ సేథ్ ద్వారా బ్యూటీ ఓవర్‌లోడెడ్ మరియు ఇక్కా ద్వారా నింద్రా వంటి అనేక హిట్ పాటలు ఉన్నాయి. ఈ వీడియోలలో ఆమె శక్తివంతమైన ఉనికిని ఆమె అభిమానులు మరియు విమర్శ కుల నుండి చాలా ప్రశంసలు పొందింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న కంగనా తన ఫాలోయర్‌లతో తరచూ ఆకర్షణీయమైన అప్‌డేట్‌లను పంచుకుంటుంది. ఆమె తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లలో ఒకదానిలో, ఆమె ఒక బోల్డ్ ఫోటోషూట్‌తో ప్రేక్షకులను ఆశ్చర్య పరిచింది. అద్భుతమైన బ్లాక్ మోనోకినిలో విశ్వాసం మరియు ఇంద్రియాలను వెదజల్లు తుంది. ఆమె ఫ్యాషన్-ఫార్వర్డ్ రూపాన్ని ఫోటో గ్రాఫర్ ఏదీపాక్యాదవ్, మేకప్ ఆర్టిస్ట్ అస్ఫాక్ క్యాప్చర్ చేశారు.

# మోక్షు బాబు డెబ్యూ.. ఇంకా ఎంత కాలం?



టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ సినీ ఎంట్రీ కోసం.. అటు నందమూరి అభిమానులు.. ఇటు సినీ ప్రియులు ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మోక్షు బాబు డెబ్యూ మూవీ అనౌన్స్మెంట్ వచ్చినా.. ఇంకా సెట్స్ పైకి వెళ్లలేదు. పూజా కార్యక్రమాలు కూడా జరగలేదు. జస్ట్ ఓ పోస్టర్‌తో ప్రకటన మాత్రమే వచ్చింది. హనుమాన్ మూవీతో ఒక్కసారి లైమ్ లైట్‌లోకి వచ్చిన ప్రశాంత్ వర్మ.. మోక్షజ్ఞ డెబ్యూ మూవీని తెరకెక్కించ నున్నట్లు అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. అది జరిగి ఆరు నెలలు దాటుతున్నా.. ఇంకా ఎలాంటి అప్డేట్ లేదు. దీంతో ప్రాజెక్ట్ ఆగిపోయిందని ఆ మధ్య సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత ప్రశాంత్ వర్మ కాదని.. మోక్షజ్ఞ డెబ్యూ డైరెక్టర్ ఈయనే అంటూ పలువురు పేర్లు కూడా వినిపించాయి. బాలయ్య స్వయంగా పరిచయం చేస్తారని కూడా టాక్ వచ్చింది. కానీ ఇప్పుడు నెట్టింట క్రేజీ అప్డేట్ చక్కర్లు కొడుతోంది. ప్రశాంత్ వర్మ మూవీతో మోక్షు బాబు ఎంట్రీ ఇస్తారని.. కానీ కాస్త టైమ్ పడుతుందని తెలుస్తోంది. ఎందుకంటే ప్రశాంత్ వర్మ.. ఇప్పుడు జై హనుమాన్ మూవీ పనులతో బిజీగా ఉన్నారు. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన హనుమాన్ మూవీకి సీక్వెల్‌గా ఆ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం జై హనుమాన్ మూవీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆ సినిమా కంప్లీట్ అయ్యాక.. ప్రశాంత్ వర్మ మోక్షజ్ఞ మూవీ స్టార్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఆ విషయాన్ని బాలయ్యకు చెప్పగా.. ఆయన ఓకే చెప్పేశారట. దీంతో ఇప్పుడు జై హనుమాన్‌ను పూర్తి చేస్తున్నారు ప్రశాంత్. అదే సమయంలో మోక్షు బాబు.. యాక్టింగ్‌తో పాటు వివిధ విభాగాల్లో ట్రైనింగ్ తీసుకోనున్నారని సమాచారం.

# మజాకా' బ్యూటీ కోరికలు ఇలా ఉన్నాయ్ !



తెలుగు హీరోయిన్ రీతు వర్మ గురించి పరిచయం అవసరం లేదు. సొగసరి ఇప్పటికే తెలుగు, తమిళ్‌లో చాలా సినిమాలు చేసింది. 'ప్రేమ ఇష్క్ కాదల్'తో ఎంట్రీ ఇచ్చిన రీతూ చాలా తెలుగు సినిమాలు చేసింది. అటుపై కోలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో నటించింది. కానీ రీతూకు ఇంకా టాలీవుడ్‌లో రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీ లేకుండా సినిమాలైతే చేస్తుంది గానీ ఫేమస్ కాలేక పోతుంది. ప్రస్తుతం తెలుగులో 'మజాకా' చిత్రంలో నటిస్తోంది. ఇందులో యంగ్ హీరో సందీప్ కిషన్‌కి జోడీగా నటిస్తుంది. సినిమాలో అమ్మడు కాస్త రొమాంటిక్ గానూ కనిపించనుందని ప్రచారంలో ఉంది. హీరోతో లిప్ లాక్ లు వేసినట్లు వినిపిస్తుంది. అయితే తాను పోషించాలనుకుంటోన్న పాత్రలు, డ్రీమ్ రోల్స్ ఇంకా అలాగే మిగిలిపోయాయని ప్రచారంలో భాగంగా రివీల్ చేసింది. నా సినీ ప్రయాణం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే నేను నటి అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు. ఇప్పుడు అనుభవిస్తోన్న జీతితమంతా నేను అనుకోకుండా సినిమాల్లోకి రావడంతోనే సాధ్యమైంది. ఆ రకంగా నేను అదృష్టవంతురాలినే. నటిగా చాలా సినిమాల్లో భాగమయ్యాను. వాటిలో గుర్తుంచుకునే కొన్ని పాత్రలున్నాయి. కానీ నాకంటూ కొన్ని డ్రీమ్ రోల్స్ ఉన్నాయి. యాక్షన్ ప్రాధన్యమున్న చిత్రాలు చేయాలని ఉంది. అలాగే పీరియాడిక్ చిత్రాలు.. యువరాణి పాత్రల్లో నటించాలన్నది ఎప్పటి నుంచో ఉన్న కోరిక. 'మజాకా'తో కామెడీ సినిమా కూడా చేస్తున్నా. ప్రస్తుతం తెలుగులో ఓ మల్టీస్టారర్ సినిమా చేస్తున్నా' అని తెలిపింది.

క్రీడా వాయిస్

# పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బ



స్వదేశంలో జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీని ఓటమితో ఆరంభించిన పాకిస్థాన్‌కు మరో చేదు అనుభవం ఎదురైంది. న్యూజిలాండ్‌తో ఆడిన ఆరంభ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన ఫకర్ జమాన్.. పాక్ జట్టు ఆడబోయే తదుపరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతడు భారత్ తో జరగబోయే మ్యాచ్‌కు అందుబాటులో ఉండట్లేదు. దీంతో ఫకర్ జమాన్‌కు ప్రత్యామ్నాయంగా ఇమామ్ ఉల్ హాక్ పేరును ప్రకటించింది పీసీబీ. ఫకర్ స్థానంలో అతడు బరిలోకి దిగుతాడని పేర్కొంది. మరి కేవలం భారత్ - పాక్ మ్యాచ్ కేనా లేదంటే పూర్తి ఛాంపియన్స్ ట్రోఫీకి ఫకర్ దూరమవుతున్నాడా అన్నది స్పష్టత ఇవ్వలేదు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ సమయంలో గాయపడ్డాడు ఫకర్ జమాన్. కానీ ఆ తర్వాత మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. రెగ్యులర్ ఓపెనింగ్ స్థానం కాకుండా నాలుగో స్థానంలోకి బరిలోకి దిగాడు. అయితే బ్యాటింగ్ చేస్తున్నప్పుడు చాలా ఇబ్బంది పడుతూనే ఆడాడు. 41 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 24 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 60 పరుగుల తేడాతో ఘోర ఓటమిని అందుకుంది. ఫీల్డింగ్, బ్యాటింగ్ లో విఫలమై పరాజయం చెందింది. తొలి మ్యాచ్‌లోనే ఓటమితో సెమీ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇక తమ రెండో మ్యాచ్‌ను టీమిండియాతో తలపడనుంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఈ పోరు ఫిబ్రవరి 23న జరగనుంది.

# దుబాయ్ స్టేడియంలో ఖాళీ కుర్చీలు !



దాదాపు 8 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లకు కళ తప్పింది. పాకిస్థాన్ కరాచీ వేదికగా జరిగిన ఓపెనింగ్ మ్యాచ్ కు ప్రేక్షకులు రాక స్టేడియం వెలవెలబోయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరుగుతున్న టీమిండియా - బంగ్లాదేశ్ మ్యాచ్ కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. స్టేడియంలో ఖాళీ స్టాండ్ లు దర్శనమిచ్చాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న ఘనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీలో భాగంగా రెండో మ్యాచ్ టీమిండియా - బంగ్లాదేశ్ మధ్య జరుగుతోంది. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలిచి... విజయంతో టోర్నీని ఆరంభించాలని ఇరు జట్లు పట్టుదలతో ఆడుతున్నాయి. కానీ వారికి అభిమానుల నుంచి మద్దతు కరువైంది. సోషల్ మీడియా వేదికగా వారికి సపోర్ట్ ఇచ్చే వాళ్లు ఉన్నా.. నేరుగా స్టేడియానికి వచ్చి మద్దతు ఇచ్చే ప్రేక్షకులు కరువయ్యారు. స్టేడియం సామర్థ్యం 25 వేల మంది కాగా, స్టాండ్స్ లో చాలా వారకు ఖాళీ కుర్చీలు కనిపించాయి.ఆరంభ మ్యాచ్ అంటే పాకిస్థాన్ - న్యూజిలాండ్ కాబట్టి ప్రేక్షకులు రాలేదను కుంటే.. అగ్రజట్టైన టీమిండియా ఆడే మ్యాచ్ కు అభిమానులు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పైగా దుబాయ్ లో భారత్ కు చెందిన జనాభా చాలా మందే ఉంటారు. కానీ వారంతా కూడా స్టేడియానికి రాకపోవడంతో క్రికెట్ అభిమానులు షాక్ అవుతు న్నారు. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు, క్రికెట్ ఫ్యాన్స్ అయితే ఎందుకిలా జరిగిందంటూ.. మ్యాచ్, స్టేడియం నిర్వాహకులపై మండిపడుతున్నారు.

# బంగ్లాదేశ్‌తో ఓడితే అంతే: విరాట్ కోహ్లీ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మీద కన్నేసిన టీమిండియా.. తొలి మ్యాచ్‌కు సిద్ధమైంది. ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్నా.. భారత మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగను న్నాయి. బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఛాంపియన్స్ ట్రోఫీ అంటే తనకు ఇష్టమని, ఈ టోర్నీలో చాలా ఒత్తిడి ఉంటుందని తెలిపాడు. తొలి మ్యాచ్‌లో ఓడితే అంతే సంగతన్నాడు. జట్టుపై తీవ్ర ఒత్తిడి నెలకొం టుందని అభిప్రాయపడ్డాడు. అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన కోహ్లీ.. బంగ్లాదేశ్‌తో ఫస్ట్ మ్యాచ్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్నట్లు కూడా చెప్పాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ జరగుతుంది. ఈ టోర్నీ అంటే నాకు చాలా ఇష్టం. ఈ టోర్నీలో టాప్-8 టీమ్ మాత్రమే తలపడుతాయి. దాంతో పోటీ స్థాయి తీవ్రంగా ఉంటుంది. వన్డే ఫార్మాట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ.. టీ20 ప్రపంచకప్ తరహా ఒత్తిడిని కలిగిస్తోంది. లీగ్ దశలో మూడు-నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంటుంది. ఈ టోర్నీలో శుభారంభం చేయకపోతే తీవ్ర ఒత్తిడికి గురవుతారు. తొలి మ్యాచ్ నుంచే ఒత్తిడి ఉంటుంది. కాబట్టే నాకు ఈ టోర్నీ అంటే ఇష్టం. తొలి మ్యాచ్ నుంచే అత్యుత్తమ ప్రదర్శన చేయాల్సి ఉం టుంది. ఈ టోర్నీలో బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడటాన్ని నేను సెంటిమెంట్‌గా



భావిస్తాను. 2011 వన్డే ప్రపంచకప్‌లోనూ భారత్.. బంగ్లాదేశ్‌తోనే తొలి మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్ గెలిచే విజేతగా నిలిచింది. అందుకే తొలి మ్యాచ్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్నాను' అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ సారథ్యంలో టీమిండియా ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకుంది. పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలిస్తే.. అత్యధిక ఐసీసీ టైటిళ్లు గెలిచిన భారత ఆటగాడిగా రోహిత్‌తో కలిసి కోహ్లీ రికార్డు సాధించనున్నాడు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com